## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం


Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:147 | సోమవారం డిసెంబర్ 22 2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


# కాంగ్రెస్.. జాతి వ్యతిరేక చర్యలకు పాల్పడుతోంది:

- ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణను కాంగ్రెస్ అడుగడుగునా అడ్డుకుంటోందని ప్రధాని ఆరోపించారు.
- అస్సాంకు రక్షణ కవచం: అస్సాం ప్రజల గుర్తింపు, ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు భాజపా ప్రభుత్వం రక్షణ కవచంలా నిలుస్తుందని హామీ ఇచ్చారు.
- రైల్వే ఛార్జీల పెంపు: ఇదే వార్తలో రైల్వే ఛార్జీల పెంపు ఈనెల 26 నుంచి అమల్లోకి రానున్నట్లు పేర్కొన్నారు.



దిబ్రుగఢ్: విపక్ష కాంగ్రెస్‌పై ప్రధాని మోదీ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఆ పార్టీ జాతి వ్యతిరేక చర్యలకు పాల్పడుతోందని, బంగ్లాదేశ్ నుంచి అక్రమంగా వస్తున్న వలసదారులు అస్సాంలో స్థిరపడేందుకు సహకరిస్తోందని విమర్శించారు. అస్సాంలోని దిబ్రుగఢ్ జిల్లాలో రూ.10,601 కోట్లతో నిర్మించిన ఎరువుల తయారీ కర్మాగారాన్ని మోదీ ప్రారంభించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేవలం అధికారాన్ని చేజిక్కించుకోవాలనే ఉద్దేశంతోనే ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణను కాంగ్రెస్ అడ్డుకుంటోందని ఆరోపించారు. బంగ్లాదేశ్ వలసదారులకు అస్సాంలో ఆశ్రయం కల్పించడం ద్వారా కాంగ్రెస్ తన ఓటు బ్యాంకును పెంచుకోవాలనే ఉద్దేశంతో ఉందని దుయ్యబట్టారు. రాష్ట్ర ప్రజల గుర్తింపు, ఉనికి, ఆత్మగౌరవం గురించి కాంగ్రెస్ పార్టీకి ఏమాత్రం పట్టింపు లేదని మండిపడ్డారు. "ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను అడ్డుకునేందుకు కాంగ్రెస్ అడుగడుగునా ప్రయత్నిస్తోంది. నేనం మంచి చేయాలనుకున్నా.. దానికి మోకాలడ్డుతోంది. ప్రజల గౌరవం, ఉనికిని కాపాడేందుకు భాజపా ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తోంది. కాంగ్రెస్ ఓటు బ్యాంకు రాజకీయాల నుంచి అస్సాంను కచ్చితంగా రక్షించాల్సిన అవసరం ఉంది. అందుకు భాజపా ఓ రక్షణ కవచంలా నిలుస్తుంది" అని మోదీ తెలిపారు.

## రైల్వే ఛార్జీల పెంపు.. ఈనెల 26 నుంచి అమల్లోకి..!



టికెట్ ధరలను పెంచుతూ భారతీయ రైల్వేశాఖ ప్రకటన చేసింది. ఇవి డిసెంబరు 26 నుంచి అమల్లోకి రానున్నాయి. పెరుగుతున్న ఖర్చులను బ్యాలెన్స్ చేస్తూనే.. ఎక్కువ మంది ప్రయాణికులకు రైల్వే సేవలను చేరువ చేయాలనే లక్ష్యంలో భాగంగా ఈ చర్యలు తీసుకున్నట్లు అధికారులు తెలిపారు.

పేజి 2లో

## 'వీబీ-జీ రామ్ జీ' బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం



దిల్లీ: 'వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్ (గ్రామీణ్)' (వీబీ-జీ రామ్ జీ) బిల్లుకు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆమోదం తెలిపారు. దీంతో ఈ బిల్లు చట్టంగా మారింది. గ్రామీణ ప్రాంతాల్లో అవసరమైనవారికి ఏడాదిలో 125 రోజుల పాటు పని కల్పించే ఉద్దేశంతో కేంద్రం ఈ బిల్లును తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. గతంలో 100 రోజుల పని హామీ కల్పించిన మహాత్మాగాంధీ నేషనల్ రూరల్ ఎంప్లాయిమెంట్ గ్యారంటీ చట్టం (ఎంజీఎన్ ఆర్ఈజీఏ) స్థానంలో దీనిని తీసుకొచ్చారు.

పేజి 2లో

## మంగళగిరిలో క్రికెట్ పోటీలను ప్రారంభించిన నారా బ్రాహ్మణి



2లో

- మంగళగిరి ప్రీమియర్ లీగ్-4 ప్రారంభం: తాడేపల్లిలోని నారా లోకేశ్ క్రీడా ప్రాంగణంలో (భోగి ఎస్టేట్స్) ఆదివారం ఈ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభమైంది.
- ప్రారంభించిన నారా బ్రాహ్మణి: మంత్రి నారా లోకేశ్ సతీమణి నారా బ్రాహ్మణి ముఖ్య అతిథిగా విచ్చేసి ఈ పోటీలను ప్రారంభించారు.

## దిల్లీలో పొగమంచు ఎఫెక్ట్.. 110 విమానాలు రద్దు.. 370 సర్వీసులు ఆలస్యం



ఉత్తరాది రాష్ట్రాల్లో పొగ మంచు తీవ్రత కొనసాగుతోంది. తీవ్ర మంచుతో జనజీవనానికి ఆటంకం ఏర్పడుతోంది. దట్టమైన పొగమంచు కారణంగా దేశ రాజధానిలో విమాన రాకపోకలకు అంతరాయం ఏర్పడుతోంది. దీంతో ఆదివారం 110 విమాన సర్వీసులు రద్దవ్వగా, వందలాది సర్వీసులు ఆలస్యంగా నడిచినట్లు దిల్లీ విమానాశ్రయ వర్గాలు వెల్లడించాయి.
ఫ్లైట్‌రాడార్24 గణాంకాల ప్రకారం.. దిల్లీకి రాకపోకలు సాగించే 370 విమాన సర్వీసులు ఆలస్యంగా నడుస్తున్నట్లు తెలుస్తోంది. అక్కడ నుంచి బయలుదేరే విమానాలు సగటున 26 నిమిషాలు ఆలస్యమవుతున్నట్లు అంచనా. అంతరాయం కలుగుతున్నప్పటికీ విమాన కార్యకలాపాలు సజావుగానే సాగుతున్నాయని దిల్లీ ఎయిర్‌పోర్టు పేర్కొంది. విమాన సర్వీసులకు సంబంధించి ఎప్పటికప్పుడు అడ్వైజరీలు జారీ చేస్తోంది.

పేజి 2లో

## ఎస్ఎల్‌బీసీ, దిండి ప్రాజెక్టులు కేసీఆర్ ఎందుకు పూర్తి చేయలేదు?: ఉత్తమ్




# ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా 22.64లక్షల మందికి వైద్య సేవలు: నారా భువనేశ్వరి

- మెగా వైద్య శిబిరం ప్రారంభం: అల్లూరి జిల్లా రంపచోడవరంలో ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించారు.
- ఆదివాసీల స్వాగతం: శిబిరానికి విచ్చేసిన భువనేశ్వరికి స్థానిక ఆదివాసీలు తమ సంప్రదాయ లిలి'కొమ్ము నృత్యం'లిలితో ఘనస్వాగతం పలికారు.
- వైద్య సేవలు: జీఎస్ఎల్ మరియు జీఎస్ఆర్ ఆస్పత్రుల సహకారంతో ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో సుమారు 12 రకాల వైద్య సేవలు ప్రజలకు అందుబాటులో ఉంచారు.

2లో



# నన్ను దూషించడమే ఈ ప్రభుత్వం పనిగా పెట్టుకుంది:



పార్టీ శ్రేణులకు ధన్యవాదాలు: పార్టీ గెలుపు కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలుపుతూ, తెలంగాణ భవన్‌లో జరిగిన కార్యవర్గ భేటీలో ఆయన ప్రసంగించారు.

- ప్రభుత్వ వైఖరిపై విమర్శ: తనను దూషించడం, చనిపోవాలని శాపనార్థాలు పెట్టడమే ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వ విధానంగా మారిందని కేసీఆర్ తీవ్రంగా విమర్శించారు.
- పంచాయతీ ఎన్నికల ఫలితాలు: ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బి.ఆర్.ఎస్ మెరుగైన ఫలితాలు సాధించిందని, ప్రజల్లో కాంగ్రెస్ పట్ల వ్యతిరేకత స్పష్టంగా కనిపిస్తోందని ఆయన పేర్కొన్నారు.

2లో

# జగన్‌కు చంద్రబాబు, పవన్, షర్మిల బర్త్‌డే విషెస్





వైకాపా అధ్యక్షుడు జగన్ కు ఏపీ సీఎం చంద్రబాబు, ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ , రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు 'ఎక్స్'లో పోస్ట్ చేశారు.

పేజి 2లో

# గ్రామాభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తాం

●ఇక రాజకీయాలు వద్దు.. కలసికట్టుగా పని చేద్దాం..
●నూతన సర్పంచ్ కరివేద చంద్రారెడ్డి
●నేడు ప్రమాణ స్వీకారం

**జన సముద్రం న్యూస్ కోహెడ డిసెంబర్ 21:**
**( కోహెడ ప్రసాదరావు)**



గ్రామాభివృద్ధి ద్యేయంగా పనిచేస్తామని నూతనంగా ఎన్నికైన సర్పంచ్ కరివేద చంద్రా రెడ్డి వెల్లడించారు. సిద్దిపేట జిల్లా కోహెడ మండలం ధర్మసాగర పల్లి గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన కరివేద చంద్రారెడ్డి డిసెంబర్ 22 సోమవారం రోజున ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఎన్నికల వరకు రాజకీయాలు ఉంటాయని ఆ తర్వాత అందరిని కలుపుకొని, వార్డు సభ్యుల సహకారముతో గ్రామాభివృద్ధికి పాటుపడతామని చెప్పారు. మండలంలోని అన్ని గ్రామాల్లో కెల్లా తమ గ్రామాన్ని ఉత్తమ పంచాయతీగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని అన్నారు. గత ఐదు సంవత్సరముల క్రితం గ్రామపంచాయతీగా ఆవిర్భవించిన తమ గ్రామం పూర్తిగా అభివృద్ధి చెందాల్సి ఉందని అన్నారు. గ్రామ పంచాయితీ నూతన భవనం నిర్మాణముకు గాను మంత్రి పొన్నం ప్రభాకర్ సహకారంతో నిధుల సమకూర్చి ఏడాదిలోగా పూర్తయ్యేట్లుగా కృషి చేయనున్నట్లు వెల్లడించారు. ప్రాధాన్యతా క్రమంలో అభివృద్ధి పనులను తలపెట్టనున్నట్లు చెప్పారు. పలు వీధుల్లో సిమెంటు రోడ్లు కావాల్సి ఉందని అలాగే డ్రైనేజీ సౌకర్యం మెర్గు పర్చాల్సిన అవసరం ఉందని అన్నారు. గ్రామంలో మంచినీటి సదుపాయం మరింతగా ఆధునికరించి అందుబాటులోకి తేవాల్సి ఉందని చెప్పారు. త్రాగునీటి కోసం కోహెడకు వెళ్లాల్సిన దుస్థితి వల్ల తమ గ్రామంలో ప్యూరిఫైడ్ నీటి సదుపాయం కల్పించేందుకు కృషి చేయనున్నట్లు తెలిపారు. అలాగే ఇక్కడి గ్రామ ప్రజలు కోహెడకు వెళ్లి రేషన్ సరుకులు తీసుకోవాల్సి ఉందని అందువల్ల తమ గ్రామంలోని రేషన్ షాప్ ఏర్పాటు చేసేందుకు మంత్రి పొన్నం ప్రభాకర్ ను ప్రత్యేకంగా కోరామని వివరించారు. గ్రామంలోని ఆంజనేయస్వామి దేవాలయం, వేప మైసమ్మ దేవాలయం, పెద్దమ్మ తల్లి దేవాలయం లు నిర్మాణ దశలో ఉన్నాయని వాటికి పూర్తిగా సహకారమందించి, నిర్మాణంలో ముందుంటామని వెల్లడించారు. రాష్ట్ర బలహీన వర్గాల సంక్షేమ శాఖ, రవాణా శాఖ మాత్యులు, స్థానిక శాసనసభ్యులు పొన్నం ప్రభాకర్ సహకారంతో నిధులను సమకూర్చికోనేందుకు ప్రయత్నించి గ్రామాభివృద్ధికి పాటు పడతానని వెల్లడించారు. గ్రామంలో రైతులు ధాన్యం ఆరపోసుకోవడానికి స్థలం అనుకూలంగా లేదని దానిని చదను చేయించాల్సి ఉందని అన్నారు. తనకు గ్రామ సర్పంచగా బాధ్యతలు అప్పగించిన ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా గ్రామాభివృద్ధికి పాటు పడతామని తెలిపారు. తనకు కుటుంబపరమైన బాధ్యతలు ఎక్కువగా ఏమీ లేవని, కేవలం గ్రామాభివృద్ధి, గ్రామ సేవా పరమావధిగా పనిచేస్తానని స్పష్టం చేశారు. ఎన్నికల్లో పోటీ చేసిన సమయంలో వెన్నంటి సహకరించిన కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులు ,పార్టీ కార్యకర్తలు బంధుమిత్రులకు,అలాగే తనను గెలిపించిన గ్రామ ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.తమ గ్రామంలో రాజకీయ కక్షలు ఉండమని, అయితే ప్రజలను ఇబ్బందిపరిచే చర్యలకు పాల్పడిన ఎవరినైనా ఉపేక్షించమని స్పష్టం చేశారు.

# గ్రామాభివృదే ధ్యేయంగా పనిచేస్తాం

●ఇక రాజకీయాలు వద్దు.. కలసికట్టుగా పని చేద్దాం..
●నూతన సర్పంచ్ మేకల స్వర్ణలత-సురేందర్ రెడ్డి
●నేడు ప్రమాణ స్వీకారం

**జన సముద్రం న్యూస్ కోహెడ డిసెంబర్ 21:**
**( కోహెడ ప్రసాదరావు)**





గ్రామాభివృద్ధి ద్యేయంగా పనిచేస్తామని నూతనంగా ఎన్నికైన సర్పంచ్ మేకల స్వర్ణలత సురేందర్ రెడ్డిలు వెల్లడించారు. సిద్దిపేట జిల్లా కోహెడ మండలం తీగలకుంటపల్లి గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన మేకల స్వర్ణలత సురేందర్ రెడ్డి డిసెంబర్ 22 సోమవారం రోజున ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఎన్నికల వరకు రాజకీయాలు ఉంటాయని ఆ తర్వాత అందరిని కలుపుకొని, వార్డు సభ్యుల సహకారముతో గ్రామాభివృద్ధికి పాటుపడతామని చెప్పారు. మండలంలోని అన్ని గ్రామాల్లో కెల్లా తమ గ్రామాన్ని ఉత్తమ పంచాయతీగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని అన్నారు. ప్రాధాన్యతా క్రమంలో అభివృద్ధి పనులను తలపెట్టనున్నట్లు చెప్పారు. పలు వీధుల్లో సిమెంటు రోడ్లు కావాల్సి ఉందని అలాగే డ్రైనేజీ సౌకర్యం మెర్గు పర్చాల్సిన అవసరం ఉందని అన్నారు. గ్రామంలో మంచినీటి సదుపాయం మరింతగా ఆధునికరించి అందుబాటులోకి తేవాల్సి ఉందని చెప్పారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ సహకారంతో కేంద్రము నుండి నిధులను సమకూర్చికోనేందుకు ప్రయత్నించి గ్రామాభివృద్ధికి పాటు పడతానని వెల్లడించారు. ఆదివారం కరీంనగర్ లో కేంద్రమంత్రి బండి సంజయిని కలిసి ఆశీర్వాదము తీసుకున్నట్లు వెల్లడించారు. ఈమేరకు తమను సన్మానించి ,గ్రామాభివృద్ధికి పాటుపడాలని సూచించినట్లు వెల్లడించారు. గ్రామాభివృద్ధికి తాను పూర్తిగా సహకరిస్తానని, హామీ ఇచ్చినట్లు సర్పంచ్ మేకల స్వర్ణలత సురేందర్ రెడ్డి వెల్లడించారు.

గ్రామంలోని పోచమ్మ గుడి ముందు భక్తుల సౌకర్యార్థము రేకుల షెడ్డు తన సొంత ఖర్చులతో నిర్మించనున్నట్లు వారు వెల్లడించారు. అలాగే గ్రామంలోని చెరువు సమీపంలో పార్కు ఏర్పాటు నిర్మాణంకు కృషి చేయనున్నట్లు వెల్లడించారు. గతంలో సర్పంచిగా తమ కుటుంబానికి చెందిన మేకల చంద్రశేఖర్ రెడ్డి సమర్థవంతంగా పనిచేసి, గ్రామస్తుల ఆధారాభిమానాన్ని చూరగొన్నారని, అదే క్రమములో తిరిగి తమకు అధికారం అప్పగించడం ప్రజల మీద ఉన్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా గ్రామాభివృద్ధికి పాటు పడతామని తెలిపారు. సేవా నిరతి తో గ్రామాభివృద్ధికి పాల్పడనున్నట్లు స్పష్టం చేశారు.అలాగే తమను గెలిపించిన గ్రామ ప్రజలకు వారు కృతజ్ఞతలు తెలిపారు.తమ గ్రామంలో రాజకీయ కక్షలు ఉండమని, అయితే ప్రజలను ఇబ్బందిపరిచే చర్యలకు పాల్పడిన ఎవరినైనా ఉపేక్షించమని స్పష్టం చేశారు.

# తెలంగాణ బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేయండి ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారికి రాష్ట్రమంత్రి శ్రీధర్ బాబు గారికి గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం విజ్ఞప్తి.

**జన సముద్రం న్యూస్ డిసెంబర్ 21 బ్యూరో చీఫ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా.**



తెలంగాణ రాష్ట్రంలో బ్రాహ్మణ సంక్షేమం వీరి అభివృద్ధి కొరకు తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామా వఝల. రవికుమార్ తెలంగాణ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డికి రాష్ట్రమంత్రి శ్రీధర్ బాబుకు విజ్ఞప్తి చేశారు. మిగతా సమాజలకు కార్పొరేషన్లు ఉన్నట్లుగానే బ్రాహ్మణులకు కూడా కార్పొరేషన్ ఏర్పాటు చేసి ప్రతి సంవత్సరం బడ్జెట్ ద్వారా నిధులు కేటాయించాలని తెలంగాణ ప్రభుత్వానికి బ్రాహ్మణ సమాజం విజ్ఞప్తి చేస్తోందని రవికుమార్ తెలిపారు. బ్రాహ్మణ సమాజానికి సంక్షేమం కొరకు కేటాయించే నిధులు అధిక సంఖ్యలో బ్రాహ్మణులకు అందే విధంగా పథకాలు రూపొందించాలని, ముఖ్యంగా పురోహితులు, స్వల్ప ఆదాయాలతో చిన్న దేవాలయాలలో తక్కువ ఆదాయంతో పనిచేస్తున్న అర్చకులు, వంట బ్రాహ్మణులు ప్రైవేట్ విద్యా సంస్థలలో
తక్కువ వేతనాలతో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, ఇతర బోధనేతర సిబ్బంది మొదలగు వారికి ఉపయోగ పడేలా
కార్పొరేషన్ నుండి తగువిధంగాపథకాలు రూపొందించాలని రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు గారికి బ్రాహ్మణ సంఘాలు విజ్ఞప్తి చేస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షులు రామావజల రవికుమార్, కార్యదర్శి రామాచార్యులు తెలిపారు. అలాగే ప్రభుత్వ నామినేటెడ్ పదవుల్లో బ్రాహ్మణులకు తగుప్రాధాన్యం కల్పించాలని వారు కోరారు.

# మల్కాజిగిరి అనేది సర్వమతాల సమ్మేళనంతో 'మినీ ఇండియా'గా ప్రసిద్ధి చెందిందంటున మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్

**మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ డిసెంబర్ 21**




మల్కాజిగిరిలోని జైన్ అపార్ట్మెంట్స్లో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో మాజీ కార్పొరేటర్ నిరుగొండ జగదీష్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మల్కాజిగిరి అనేది సర్వమతాల సమ్మేళనంతో 'మినీ ఇండియా'గా ప్రసిద్ధి చెందిందని అన్నారు. కులాలు, మతాలు ఇంటి లోపలే ఉండాలని, ఇంటి బయటకు వచ్చినప్పుడు మనమంతా భారతీయులమనే భావనతో ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. యేసు క్రీస్తు జన్మ నుంచే త్యాగానికి ప్రతీకగా నిలిచారని, ప్రజల పాపాలను తొలగించడానికి ముళ్ల కిరీటంతో సిలువను అధిరోహించారని క్రీస్తును కొనియాడారు. ప్రతి ఒక్కరిపై ఆ ప్రభువు ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు. అలాగే మల్కాజిగిరి పరిధిలో ఎక్కడ క్రిస్మస్ వేడుకలు జరిగినా తాను తప్పకుండా పాల్గొంటానని తెలిపారు.
ఈ సందర్భంగా మల్కాజిగిరి నియోజకవర్గ అభివృద్ధికి లి ఎమ్మెల్యే మర్రి రాజశేఖరరెడ్డిలి చేస్తున్న కృషిని, సాధిస్తున్న అభివృద్ధిని ప్రజలకు వివరించారు. ఆయన ప్రసంగానికి స్పందించిన అక్కడి ప్రజలు చప్పట్లతో తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.

## ప్రజా రవాణా సేవలను మరింత విస్తరించి, కొత్త కాలనీల ప్రజలకు మెరుగైన సౌకర్యాలు

**21 డిసెంబర్ జన సముద్రం మియాపూర్ పత్రికా ప్రకటన**
అందించడంతో పాటు కొత్త ప్రయాణికులను ఆకర్షించాలనే ఉద్దేశ్యంతో టీజీ ఆర్టీసీ మియాపూర్-2 (మియాపూర్2) డిపో పరిధిలో ఈ సోమవారం నుంచి కొత్తగా బస్సు సేవలను ప్రారంభిస్తున్నట్లు డిపో మేనేజర్ శ్రీ వి. వెంకటేశం గౌడ్ గారు తెలిపారు.

**వివరాలు ఈ విధంగా ఉన్నాయి:**
మొదటి బస్సుబీకే ఎన్క్లేవ్, సన్వే ఓపస్, హెచ్ఎంటీ స్వర్ణపురి కాలనీ, శ్రీవాణి నగర్, రెడ్డి కాలనీ ప్రాంతాలకు బస్సు సౌకర్యం.
రెండవ బస్సుచక్రపురి కాలనీ నుంచి మియాపూర్ మెట్రో స్టేషన్, కోటి వరకు బస్సు సేవలు.మూడవ బస్సుఅమీన్పూర్ డబుల్ బెడ్రూం, కిస్తారెడ్డిపేట్, బీహెచ్ఈఎల్ మెట్రో ఎన్క్లేవ్, పటేల్ గూడ ప్రాంతాలకు అనుసంధాన బస్సు సౌకర్యం.నాల్గవ బస్సుఇంద్రేశం, పటాన్చెరు నుంచి సికింద్రాబాద్ వరకు నేరుగా బస్సు సేవలు.ఈ కొత్త బస్సు మార్గాల ద్వారా ఆయా కాలనీల ప్రజలకు సౌకర్యవంతమైన, సురక్షితమైన మరియు సమయపాలనతో కూడిన రవాణా సేవలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని %MYP2 డిపో అందిస్తున్న బస్సు సేవలను విస్తృతంగా వినియోగించుకోవాలని డిపో మేనేజర్ విజ్ఞప్తి చేశారు.
- ఇట్లు
డిపో మేనేజర్
వి.వెంకటేశం గౌడ్
TGSRTC, మియాపూర్-2 డిపో

## శ్రీ కోదండ రామాలయం భీమారం ఆలయ కమిటి ఆధ్వర్యంలో నూతనంగా భీమారం ఎన్నికైన సర్పంచ్ , ఉపసర్పంచ్ లకు సన్మానం

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ డిసెంబర్ 21:**



భీమారం శ్రీ కోదండ రామాలయం ఆలయ కమిటి ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన భీమారం సర్పంచ్ ఉష్కమల్ల విజయలక్ష్మి - పున్నంచందు గార్లకు, ఉప సర్పంచ్ కొల సత్యక్క- కిష్టయ్య ,ఆరెపల్లి సర్పంచ్ ఆకుదారి వీరయ్య గార్లకు ఆలయ కమిటి ఆధ్వర్యంలో సన్మానం చేయడం జరిగింది, నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి కి తమ సహాయసహకారాలు అందిస్తామనీ తెలిపారు , ఈ కార్యక్రమం లో ఆలయ కమిటి చైర్మెన్ , ఆలయ ప్రధాన అర్చకులు, కార్యవర్గ సభ్యులు, డైరెక్టర్ లు , గ్రామ ప్రజా ప్రతినిధులు, ప్రజలు ,యువత పాల్గోనడం జరిగింది.

## వాడిచార్ల ఐలమ్మ కుటుంబనికి అండగా ఉంటాం

### కుంభం అనిల్ కుమార్ రెడ్డి

**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా**



భువనగిరి పట్టణం లోని స్థానిక కుమ్మరి వాడ మాజీ కౌన్సిలర్ వాడిచార్ల లక్ష్మి కృష్ణ గారి మాతృ మూర్తి అకాల మరణం సందర్భంగా వారి కుటుంబని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పరామర్శించారు ఈ సందర్భంగా వారి కుటుంబని కి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు ఈ కార్యక్రమం లో పొత్నాక్ ప్రమోద్ కుమార్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు బిస్కోంట్ల సత్యనారాయణ వాడిచార్ల బాల రాజు వాడిచార్ల యాదగిరి మల్లేష్ పెంట ప్రవీణ్ గుర్రాల శీను తదితరులు పాల్గొన్నారు.

## గ్రామం ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా...

### గ్రామ అభివృద్ధి సర్పంచ్ లో కృషి చెయ్యాలి

### కుంభం అనిల్ కుమార్ రెడ్డి

**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా**



భువనగిరి పట్టణం లోని స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో వలిగొండ మండలం వెల్వర్తి గ్రామం ఇటీవల నూతనంగా ఎన్నికైన సర్పంచ్ ఉపసర్పంచ్ వార్డ్ మెంబర్లకు ఆత్మీయ సన్మానం చేసిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడు తు ప్రతి ఒక్కరు గ్రామ అభివృద్ధి కృషి చెయ్యాలి అని పిలుపు ఇచ్చారు.



# గాంధీ పార్కులో గాంధీ చిత్రపటాలను చేత పట్టుకొని నిరసన ..

- మహాత్మ గాంధీ గారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు..
- కేంద్ర ప్రభుత్వ సంస్థలను గుప్పిట్లో పెట్టుకొని గాంధీ కుటుంబం పై క్షక్ష సాదిచటంకోసం మోడీ ,అమిత్ షా..
- పథకాల్లో గాంధీ జీ పేరును తొలగిస్తారేగాని భారత దేశ పేదప్రజల గుండెల్లో మహాత్మాగాంధీజి
- డి సి సి అధ్యక్షుడు విప్ ఎమ్మెల్యే బీర్ల





**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**
బీజేపీ ప్రభుత్వం పథకాల్లో గాంధీ జీ పేరును తొలగిస్తారేగాని భారత దేశ పేదప్రజల గుండెల్లో మహాత్మాగాంధీజి ఎప్పుడు ఉంటారని అన్నారు.
కేంద్ర ప్రభుత్వ సంస్థలను గుప్పిట్లో పెట్టుకొని గాంధీ కుటుంబం పై క్షక్ష సాదిచటంకోసం మోడీ ,అమిత్ షా చూస్తున్నారని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మండిపడ్డారు.ఆదివారం రోజు ఉదయం భువనగిరి జిల్లా కేంద్రంలో ఉన్న గాంధీ పార్క్ వద్ద డీసీసీ అధ్యక్షుడు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య గారి ఆధ్వర్యంలో, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అధ్యక్షతన గాంధీ చిత్రపటాలను చేత పట్టుకొని నిరసన కార్యక్రమం చేపట్టారు.ముందుగా మహాత్మ గాంధీ గారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఆ తర్వాత నిరసనలో రాష్ట్ర, జిల్లా ,మండల స్థాయిలో పెద్దఎతున్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్న.ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు జీవోనాపాధికై 2005 లో ఆనాటి యూపీఏ ప్రభుత్వం మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ చట్టాన్ని తెచ్చిందన్నారు. మోదీ హయాంలో ఎన్డీయే ప్రభుత్వం ఉపాధి హామీ పథకం ముఖ్య ఉద్దేశానికి తూట్లు పొడుస్తూ పేద ప్రజల పొట్ట కొట్టేలా విబిజి రాంజీ వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్ గార్ ఔర్ అజ్విక మిషన్ పథకాన్ని తెచ్చిందన్నారు. గతంలో ఉపాధి హామీ నిధులు 100% కేంద్రమే భరించేది, ఇప్పుడు 60% కేంద్రం 40% రాష్ట్రాలు భరించాలని కేంద్రం అటుందన్నారు.మన రాష్ట్రంపై ఏటా 1000 కోట్లు భారం పడుతుందన్నారు. పథకాల్లో గాంధీ జీ పేరును తొలగిస్తారేగాని బారత దేశ పేదప్రజల గుండెల్లో గాంధీజీ ఎప్పుడు ఉంటారని అన్నారు.కేంద్ర ప్రభుత్వ సంస్థలను గుప్పిట్లో పెట్టుకొని గాంధీ కుటుంబం పై క్షక్ష సాదిచటంకోసం మోడీ అమిత్ సహా చూస్తున్నారని బీర్ల అయిలయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో సహకార ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఉండు శోభ రాణి, పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నాక్ ప్రమోద్ కుమార్, తంగళ్ళపల్లి రవికుమార్ ఉపేందర్ రెడ్డి బర్రె జాంగిర్, గ్రంథాలయ చైర్మన్ అవేజే చిస్తి, మార్కెట్ చైర్మన్ రేఖా బాబు రావు, సేవల రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజ్ సేవాదళ్ జిల్లా చైర్మన్ శ్యామల రవీందర్, చౌదరి జిల్లా సెక్రెటరీ, వజీర్ బాయ్,,భరత్ గౌడ్ ,బాల్రాజ్, ధర్మశాల చైర్మన్ కృష్ణమూర్తి, డి రాములు , బెండర్ లాల్ రాజ్, సత్యనారాయణ, పెంట ప్రవీణ్, రేషన్ డీలర్ అధ్యక్షుడు ఎలగల రాజయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పడిగల ప్రదీప్, చాలా వెంకట్ రెడ్డి రాముల భీమ్లా నాయక్, భువనగిరి మండల అధ్యక్షుడు ఎలిమినేటి కృష్ణా రెడ్డి, సర్పంచులు ఎంపీటీసీలు కౌన్సిలర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఒంటిమిట్ట బీజేపీ మండల అధ్యక్షుడు రుద్రరాజు భాను ప్రకాష్‌రాజు పోలియో చుక్కల ప్రారంభం..

### అంగవైకల్య సమాజం కోసం తల్లిదండ్రులు పోలియో చుక్కలు వేయించాలని పిలుపు



**ఒంటిమిట్ట జనసముద్రం న్యూస్ డిసెంబర్ 21:**
అంగవైకల్యం వచ్చే పోలియో వ్యాధి నుంచి పిల్లలను కాపాడటానికి తల్లిదండ్రులు ఐదేళ్లలోపు చిన్నారులకు తప్పనిసరిగా చుక్కలు వేయించాలని ఒంటిమిట్ట బీజేపీ మండల అధ్యక్షులు రుద్రరాజు భాను ప్రకాష్‌రాజు పిలుపునిచ్చారు. ప్రధాని నరేంద్ర మోదీ సారథ్యంలో దేశవ్యాప్తంగా జరుగుతున్న పోలియో చుక్కల కార్యక్రమానికి రాచగుడిపల్లెపంచాయతీలోని రాచపల్లిలో ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, స్థానిక నాయకులు, ఆశా వర్కర్లు, ఏడబ్ల్యుసి సిబ్బంది పాల్గొని చిన్నారులకు చుక్కలు వేశారు.ఈ సందర్భంగా మాట్లాడిన రుద్రరాజు భాను ప్రకాష్‌రాజు మాటల్లో.. "పోలియో వ్యాధి పూర్తిగా అంతరించిపోయేందుకు ప్రభుత్వం చేస్తున్న కృషి అద్భుతం. నరేంద్ర మోదీగారి నాయకత్వంలో దాదాపు 54.07 లక్షల మంది చిన్నారులకు 61.26 లక్షల డోసుల చుక్కలు సిద్ధం చేశారు. ఈ ఐదేళ్లలోపు పిల్లలు పోలియో బారిన పడకుండా ఉండటానికి తల్లిదండ్రులు సహకరించాలి. గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి కార్యక్రమాలు జరపడం వల్ల మన కడప జిల్లా, ఒంటిమిట్ట మండలంలో అంగవైకల్యాలు పూర్తిగా తగ్గుతాయి" అని అన్నారు. ఆయన రాచపల్లి ప్రజలతో మమేకమవుతూ, చుక్కల ప్రాముఖ్యతను వివరించారు.కడప జిల్లాలో పోలియో చుక్కల కార్యక్రమం భారీ స్థాయిలో జరుగుతోంది. గత ఏడాది నుంచి ఈ కార్యక్రమం విజయవంతంగా సాగుతూ, వేలాది మంది చిన్నారులకు చుక్కలు వేసినట్లు వైద్యాధికారులు తెలిపారు. పోలియో వల్ల పిల్లల అంగాలు వంకరగా మారి, నడవడానికి, ఆడుకోవడానికి కష్టపడాల్సి వస్తుంది. ఇది ఆర్థిక భారం, మానసిక ఒత్తిడి కలిగిస్తుంది. అందుకే ప్రతి ఐదేళ్లలోపు పిల్లలకు రెండు డోసులు చుక్కలు వేయడం కీలకం. ఈ చుక్కలు 100 శాతం సురక్షితమైనవి, పార్శ్వప్రభావాలు లేవని నిపుణులు చెబుతున్నారు.ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ బి. నాగరాణి, ఆశా వర్కర్ సి. నాగమణి, ఏడబ్ల్యుసి సిబ్బంది పి. సుజాత, కె. బాబమ్మలు చురుకుగా పాల్గొన్నారు. వారు ఇంటింటికీ వెళ్లి తల్లిదండ్రులను గుర్తు చేసుకుంటూ, చుక్కలు వేస్తున్నారు. రాచపల్లి గ్రామస్తులు ఈ కార్యక్రమానికి స్పందించి, తమ పిల్లలను తీసుకువచ్చారు. "మా పిల్లల భవిష్యత్తు కోసం ఈ చుక్కలు అతి అవసరం. బీజేపీ నాయకుల సహకారం సంతోషం" అంటూ గ్రామీణులు స్పందించారు.ఒంటిమిట్ట మండలంలో ఇలాంటి కార్యక్రమాలు జరగడం వల్ల ప్రజల ఆరోగ్యం మెరుగుపడుతుంది. రుద్రరాజు భాను ప్రకాష్‌రాజు లాంటి నాయకులు ముందుండటం ప్రభుత్వ కార్యక్రమాల స్థాయిని పెంచుతోంది. తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని వదులుకోకుండా, చుక్కలు వేయించుకోవాలని స్థానికులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం ద్వారా మన ప్రాంతం పోలియో రహితంగా మారాలని అందరూ కోరుకుంటున్నారు.

## పోలియో చుక్కల కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నాయకుడు గఫార్ రెహమాన్



**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్,డిసెంబర్21:**
ఒంటిమిట్ట మండలం నరవ కాటిపల్లి గ్రామం అరుంధతికాలనీ ప్రాథమిక పాఠశాల లో పోలియో ఆదివారం నిర్వహించారు. గ్రామం లోని ఐదేళ్ల లోపు ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించారు. ఈ కార్యక్రమం లో మండల టి.డి.పి. మైనార్టీ అధ్యక్షుడు ఎస్. గఫార్ రహిమాన్, మాజీ ఎంపీటీసీ, మండల ఎస్. సి. సెల్ అధ్యక్షుడు వి.నరసింహులు, కార్యదర్శి. బి. గోవిందు, టీడీపీ గ్రామ కమిటీ కో ఆర్డినేటర్ యం. రవిశంకర్, ఎస్.సి.సెల్ సభ్యుడు యం. పెద్ద సుబ్బయ్య పాల్గొన్నారు గఫార్ రహిమాన్ మాట్లాడుతూ గ్రామం లోని ఐదేళ్ల లోపు ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించి,తల్లిదండ్రులకు చైతన్యవంతం చేసేలా అవగాహన కల్పించామని, ప్రతి ఒక్కరు పోలియో రహిత సమాజం లక్ష్యంగా ప్రభుత్వకార్యక్రమాలకు సహకరించాలని కోరారు. మాజీ ఎంపీటీసీ నరసింహులు మాట్లాడుతూ నిండు జీవితానికి రెండు చుక్కలు అనే నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి పోలియో రహిత సమాజం లక్ష్యంగా సామాజిక బాధ్యతను చాటలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమం లో టి. హవీల, సి. హెచ్. ఒ., జి. వనిత ఆశ వర్కర్, యం. వెంకట సుబ్బమ్మ, ఏ డబ్ల్యు ఓ డబ్ల్యు ఓ, వి. సావిత్రి, ఏ డబ్ల్యు ఓ హెచ్మరియు తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిపిఐ క్రామేడ్ రామమూర్తి మృతికి నాయకులు ఘన నివాళి..



**కుందుర్పి , డిసెంబర్, 21,, జన సముద్రం న్యూస్.**
భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ సీనియర్ కామ్రేడ్,పి, రామ్మూర్తి శనివారం మృతి చెందారు. ఈక్రమంలోనే కా,,రామమూర్తి అమరుడైనందున ఆయన భౌతికకాయానికి ఘన నివాళులు అర్పించారు. ఆయన కుటుంబం సభ్యులకు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. అంతక మునుపు ఆయన మృతదేహానికి అరుణ పథకంను కప్పి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఆయన సేవలను చివరిగా స్మరించి కొన్నారు. సిపిఐ కార్యకర్తలు ,నాయకులు రామ్మూర్తి భూభాగవతం మొదలగు నాటకాల్లో నటిస్తూ పోలీస్ పాత్రను విషయాన్ని ధరిస్తూ పార్టీ కోసం పార్టీ నిర్మాణం కోసం సేవలందించాడని గుర్తు చేసుకున్నారు. రామమూర్తి,అమర్ హై, రామ్మూర్తి ఆశయాలను ఆచరణలో కొనసాగిద్దాం అని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు బికె, గోపాల్, ఈరన్న, నరసింహులు, నాగభూషణం, కె, ఈరన్న, రామదాసు, తదితరులు పాల్గొన్నారు.

## పల్స్ పోలియో చుక్కల కార్యక్రమంలో పాల్గొన్న కూటమి నేతలు.



**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా డిసెంబర్ 21 ద్వారకాతిరుమల.**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా పల్స్ పోలియో కార్యక్రమం భారీ ఎత్తున నిర్వహించారు. ఐదేళ్లు లోపు వయసులో ఉన్న నిండు ప్రాణానికి రెండు చుక్కలు పోలియో చుక్కలు వేయడమే లక్ష్యంగా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. అందులో భాగంగా గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు ఆదేశాల మేరకు ఆదివారం ద్వారకాతిరుమలలో జరిగిన పోలియో చుక్కలు కార్యక్రమంలో పాల్గొన్న గోపాలపురం వాణిజ్య విభాగం అధ్యక్షులు ఇమ్మడి రత్నాజీ, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి మట్టపర్తి రూపేష్ కుమార్, జనసేన పట్టణ అధ్యక్షులు కోట అంజిబాబు , బిజెపి పట్టణ అధ్యక్షులు మెట్టపల్లి మాణిక్యం, ఐటీడీపీ తాటి చిన్ని, క్లస్టర్ ఇంచార్జి చంద్రశేఖర్, వీసం నాగు తదితరులున్నారు.

# కన్నాపురం లో పోలియో చుక్కల ప్రారంభం

### అంగవైకల్య సమాజం కోసం తల్లిదండ్రులు పోలియో చుక్కలు వేయించాలని పిలుపు

**జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్, ఈ.మనోహర్, డిసెంబర్ 21,**



ఏలూరు జిల్లా, కొయ్యలగూడెం మండలం, కన్నాపురం గ్రామంలో ఈరోజుల్లో అంగవైకల్యం వచ్చే పోలియో వ్యాధి నుంచి పిల్లలను కాపాడటానికి తల్లిదండ్రులు ఐదేళ్లలోపు చిన్నారులకు తప్పనిసరిగా చుక్కలు వేయించాలని కూటమి నాయకులు పిలుపునిచ్చారు, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సారథ్యంలో దేశవ్యాప్తంగా పోలియో చుక్కల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఐదేళ్లలోపు పిల్లలు పోలియో బారిన పడకుండా ఉండటానికి తల్లిదండ్రులు సహకరించాలి అని గ్రామీణ ప్రాంతాల్లో ఈ కార్యక్రమాలు జరపడం వల్ల అంగవైకల్యాలు పూర్తిగా తగ్గుతాయి, ఈ కార్యక్రమం విజయవంతంగా సాగుతూ, వేలాది మంది చిన్నారులకు చుక్కలు వేసినట్లు వైద్యాధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది మరియు స్థానిక తెలుగుదేశంపార్టీ నాయకులు , ఎంపిటిసిలు , ఆశ వర్కర్లు, ఏడబ్ల్యుసి సిబ్బంది పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేసి ఈ కార్యక్రమంలో విజయవంతం చేశారు.

## పల్స్ పోలియో కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన రాష్ట్ర నోడల్ అధికారి డాక్టర్ ప్రసన్న ఒంటిమిట్ట,






**జనసముద్రం న్యూస్, డిసెంబర్ 21:**
రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న పల్స్ పోలియో కార్యక్రమంలొ భాగంగా రాష్ట్ర నోడల్ అధికారి డాక్టర్ ప్రసన్న ఒంటిమిట్ట ప్రాథమిక ఆరోగ్య పరిధిలోని ఒంటిమిట్ట బస్టాండ్ నందు ఉన్న పోలియో కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి టాలీ షీట్ ను,పల్స్ పోలియో యాప్ ను తనిఖీ చేసి, చిన్న పిల్లలకు పోలియో వ్యాక్సిన్ వేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్ర డాక్టర్ సి.భావన రెడ్డి, పి హెచ్ ఎన్ వెంకట సుబ్బమ్మ, ఎంపీహెచ్ఓ ఎంవీవీ ప్రసాద్, సూపర్ వైజర్ జి. భాస్కర్ రెడ్డి, ఏఎన్ఎం నాగమణి పాల్గొనడం జరిగింది.

## పల్స్ పోలియో చుక్కల కార్యక్రమంలో పాల్గొన్న కటికల బాలకృష్ణ





**జనసముద్రంన్యూస్, కారంపూడి, డిసెంబర్ 21**
డిసెంబర్ 21 ఆదివారం నాడు పల్నాడు జిల్లా కారంపూడి పట్టణం లోని మెయిన్ రోడ్ లో ఐదేళ్లలోపు వయసు ఉన్న చిన్న పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేసే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కారంపూడి పట్టణ టిడిపి మాజీ అధ్యక్షుడు కటికల బాలకృష్ణ పాల్గొని చిన్నారులకు పోలియో డ్రాప్స్ వేశారు. ఈ కార్యక్రమంలో ఆయన తో పాటు మస్తాన్ జానీ, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# వేడిన వరాలిచ్చే.. వీరభద్రేశ్వరుడు.

- పంచభూతాలకు అది పతి వీరభద్రేశ్వరుడు.
- దజ్జుని సంహారం చేసిన వీరుడే వీరభద్రేశ్వరుడు.
- అసలే రౌద్రుడు. ఉగ్రుడు వీరభద్రేశ్వరుడు.
- స్థానికంగా వెలిసిన పురాతన బసవన్న ఆలయం.
- అద్భుతంగా విరిసిన వీరభద్ర నందిని, శివలింగాలు శిథిలా వ్యవస్థలో ఆలయం.
- నాడు పూజలు, దీప,ధూపాలు కరువు.
- ఘన చరిత్రకు ప్రతిరూపం కుందుర్పి.
- దేవాలయాలకు పుట్టినిల్లు కుందుర్పి .

**కుందుర్పి డిసెంబర్ 21, జనసముద్రం న్యూస్ :**
భక్తులు భక్తి శ్రద్దలతో వీరభద్ర స్వామి కొలిస్తే వేడిన వరాలిచ్చే వీరభద్రేశ్వరుడు గా విరుజల్లుతున్నాడు. అనడంలలో అతిశయోక్తి లేదు. సమాజంలో ప్రకృతిలో సహజ సిద్ధంగా ఉచితంగా లభ్యమయ్యేవి నాడు గాలి, నీరు ఆకాశం, భూమి, నిప్పు ఇవి ఐదు పంచభూతాలకు పరిరక్షణ అధిపతిగా వీరభద్రుడు నిలిచారు. అనడంలో సందేహం లేదు. పరమశివుడు జడ జుటిన వెలసిన వాడే వీరభద్రేశ్వరుడు. కాగా రౌద్రుడు ఉగ్రరూపం దాల్చిన దేవుడుగా ఆయన ఎక్కడైనా గ్రామాలకు దూరంగా వీరభద్రుడు వెలుస్తాడు. దక్షున్నే సంహారం చేసిన వీరుడే ధీరు డే వీరభద్రుడు. శివ భక్త గణాలకు అధిపతి వీరభద్రుడు ఆయన అసలే రౌద్రుడు. ఉగ్రుడు రూపం అయినది. వీరభద్రుని దృష్టి గ్రామం పైన పడకూడదు అందుకే ఆయన గ్రామానికి దూరంగా కాస్త పక్కకు దూరంగా ముఖ ద్వారానికి వెలసి ఉంటాడు. మండల కేంద్రమైన కుందుర్పిలో ప్రధాన రహదారి పక్కన ఆ స్వామి



ఉత్తర దిశగా ముఖద్వారంగా అతి పురాతన ఆలయం రెండు ప్రాకారాలలో బసవన్న ఆలయం వెలిసింది. ఆలయంలో స్వామివారు ఉగ్రుడు కాబట్టి ముఖ ద్వారానికి ఎదుట నంది విగ్రహాన్ని ముఖద్వారానికి ప్రక్కన వీరభద్రుడు విగ్రహాలను ఆనాటి పాలకులు గ్రామానికి పాలక క్షేత్రకుడిగా విగ్రహ ప్రతిష్ఠించారు. అప్పట్లో ఈ స్వామివారు నిలవెత్తు విగ్రహ రూపంలో వీరభద్రుడు వెలిసి ఎడమ పక్కన దక్షుడు కొలువు కొలువుదిరేలా భక్తులకు దర్శనం ఇస్తారు. అయితే వీరభద్రుడుకి రెండు పక్కల మూడు చేతులతో అవతరించి ఒక కుడి చేతిలో కత్తి త్రిశూలం, బర్జి చేత భూనీ, మరో ఎడమ చేతిలో ధనస్సు, బాణం డమరుకం. శివుడి ఆయుధాలను చేతపట్టినట్టు దర్శనం రూపంలో భక్తులకు భరోసా ఇచ్చేలా కనిపిస్తాడు. నాడు పూర్వకాలంలో రాతి రాతి గారితో ఆలయాన్ని నిర్మించారు. నేడు గారు పైపచ్చులు ఊడిపడి శీతాలా స్థితికి చేరుకుంది. గతంలో కొందరు స్వార్ధపరులు ఈ ఆలయంలో ఏకశిలా సుద్ధి విగ్రహం కింద గుప్త నిధులు దాగి ఉన్నాయని భావనతో తవ్వకాలు ప్రయత్నాలు జరిపారు. ఆయన ప్రయత్నాలు ప్రజల భగ్నం చేయగా ఫలించలేదు. ఆ గ్రామస్తులు ఆర్థిక వితరణతో ఆలయం కు వెలుగుకు నోచుకో నెల విద్యుత్ సౌకర్యం ప్రహరి ఇనుప తలుపులు నిర్మాణం చేయించారు. ఆలయంలో కళాత్మకంగా ఉట్టిపడేలా నంది విగ్రహం పండుకున్నట్టు కళాకారులు సుందరంగా చెక్కడం విశేషం. నంది పక్కనే వీరభద్ర విగ్రహం వెలసిన విషయం విధితమే. మరో పక్కన ఆలయంలో శివలింగం వెలిసింది. ఈ శివలింగానికి ఎదురుగా మరో నంది విగ్రహం వెలిసింది ఈ శివలింగానికి మూడో బ్రహ్మ సూత్రాలు కలిగినది. మూడు గీతాలు ఉన్నాయంటే ఆలయాన్ని దర్శించిన భక్తులకు మంచి శుభాలు కలిగి ఆలయం ఆదరణ పొందుతుందని విశ్వాసం ప్రజల్లో ఉంది. ఆ స్వామి వారిని ఒకసారి దర్శిస్తే 1000 సార్లు దర్శనం చేసినంత పుణ్యఫలం లభిస్తుందని గట్టి నమ్మకం భక్తులలో ఉంది ప్రసన్న



వదనంతో కిరీటం మాకుటాన్ని కలిగి స్వామి ఆరచేతిలో వివిధ ఆయుధాలతో దర్శనం కొలువుదీరాడు. ఆయనను దర్శించిన మాత్రాన భక్తులు ఎంతటి క్లిష్ట సమస్యలైనా అయినా తొలగిపోతాయని. వ్యాధులు నశించి ఆయురారోగ్యాలతో చేకూరుతాయని ప్రసిద్ధి ముఖ్యంగా ఆగమన సాంప్రదాయంలో క్షేత్రపాలకుడు పూజకు చాలా విశేష స్థానం కలదు. క్షేత్రపాలకుడు పూజలు చేయడం పట్ల ఆ క్షేత్రంలో ఉన్న భక్తులు ఎటువంటి భయ బదులు లేకుండా, సుఖ సంతోషాలతో ఉంటారు. మంగళవారం, అమావాస్య రోజులలో చేసే వీరభద్ర పూజ అనేక ఫలితాలు ఇస్తుందని అగమన శాస్త్రాలు చెబుతున్నాయి. ఈ స్వామి పూజతో సకల గ్రహ, అరిష్ట దోషాలు. దుష్ట గ్రహ పీడలు తొలగిపోతాయి. అదేవిధంగా పిల్లల సంతానం, ఐశ్వర్యం మొదలైన చేకూరుతాయని భక్తుల్లో ప్రగాఢ విశ్వాసం ఉంది. స్వామివారికి పంచామృతం, బిల్లోదకం కలంక మోదకం హరి ద్రోహం చర్మదకం, గాందోటకం, పుష్పదకం, శుద్ధ జలాలతో స్వామివారికి అభిషేకం నిర్వహించడం చాలా మంచి జరుగును ప్రస్తుతం ఇప్పుడిప్పుడే ప్రజలు ఆర్థిక వితరణతో ఆలయం మరమ్మత్ చేసే అభివృద్ధి బాటలో కొనసాగడం విశేషం. ఆలయ అభివృద్ధికి గ్రామ ప్రజలందరూ కృషి చేయాలని కోరుతున్నారు భక్తులు ఇకనైనా ఘన చరిత్ర కలిగిన ఈ దేవాలయం భవిష్యత్తులో ఈ క్షేత్రం దిన దిన అభివృద్ధి చెందాలని ఆ గ్రామ ప్రజలు, భక్తాదులు కోరుతున్నారు.

## చిన్నారులందరికీ పోలియో నివారణ చుక్కలు వేయించాలి: యార్లగడ్డ

**గన్నవరం : జనసముద్రం ప్రతినిధి సురేష్**
ఐదేళ్ల లోపు చిన్నారులందరికీ తప్పనిసరిగా పోలియో నివారణ చుక్కల మందు వేయించాలని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తల్లిదండ్రులకు సూచించారు. ఆదివారం ఉదయం గన్నవరం సామాజిక ఆరోగ్య కేంద్రంలో చిన్నారులకు పోలియో నివారణ చుక్కల మందు వేసి నియోజకవర్గంలో పల్స్ పోలియోను యార్లగడ్డ ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పలు స్వచ్ఛంద సంస్థల సహకారంతో మన దేశం నుండి పోలియో మహమ్మారిని ఇప్పటికే తరిమి కొట్టామని, అయినప్పటికీ అక్కడక్కడ ఒకటి అర కేసులు నమోదవడంతో ముందు జాగ్రత్తగా ప్రభుత్వం మరోసారి పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముస్తాబాద్ పీహెచ్సీ పరిధిలో 4844 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయాల్సి ఉందన్నారు. ఇందుకోసం 29 బూత్ లతో పాటు నాలుగు ట్రాన్సిట్లు, ఒక మొబైల్ టీం ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఆదివారం బుత్ లలో చుక్కల మందు వేసి సోమ,



మంగళవారాల్లో ఇంటింటికి తిరిగి చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తారని చెప్పారు. తమ బిడ్డల ఆరోగ్య సంరక్షణ కోసం ప్రతి ఒక్కరూ తమ పిల్లలకు పోలియో నివారణకు మందు వేయించాలని ఎమ్మెల్యే సూచించారు. అద్వాన స్థితిలో ఉన్న గన్నవరం సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు యార్లగడ్డ తెలిపారు. ఇప్పటికే హెచ్ సి ఎల్ సంస్థ తమ సి ఎస్ సార్ నిధులతో వైద్యశాలకు జనరేటర్ ఏర్పాటు చేసిందని, కోల్ ఇండియా సిఎస్ఆర్ నిధులతో ఈ వైద్యశాలలో అధునాతన హంగులతో నూతన భవనాలు నిర్మించనున్నట్లు యార్లగడ్డ చెప్పారు.



అదునాతన వైద్య పరికరాలు ఏర్పాటు చేసి రాబోయే సంవత్సర కాలంలో ఈ వైద్యశాలను కార్పొరేట్ స్థాయి వైద్యశాలగా తీర్చిదిద్దుతామని, పేదలతోపాటు ఉన్నత వర్గాల ప్రజలు ఇక్కడ వైద్య చికిత్స పొందేలా అభివృద్ధి చేస్తామని రోగులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గూడపాటి తులసి మోహన్, కొమ్మరాజు సుధీర్, పడమట రంగారావు, బోడపాటి రవి, దేవినేని సులోచన, జాస్తి శ్రీధర్, కాసర్నేని రంగబాబు, గొంది శివ కోటేశ్వరరావు, అన్నే హరికృష్ణ, డాక్టర్ సృజన, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నిండు జీవితానికి రెండు చుక్కలు పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దాం

### మంత్రిమండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పిలుపు

**రాయచోటి, జనసముద్రం న్యూస్ డిసెంబరు 21:-**
పోలియో రహిత సమాజాన్ని నిర్మించేందుకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని..నిండు జీవితానికి రెండు చుక్కలు అని పిలుపు నిచ్చారు రాష్ట్ర రవాణా,యువజన,క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి..లి
రాష్ట్ర వ్యాప్తంగా ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమ నిర్వహణ లో భాగంగా అన్నమయ్య జిల్లా రాయచోటి లో డైట్ కళాశాలలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కార్య క్రమం లో రాష్ట్ర రవాణా యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు.
ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ....లి పోలియో రహిత సమాజ స్థాపనే లక్ష్యంగా ప్రభుత్వం ఈ బృహత్తర కార్యక్రమాన్ని



చేపట్టిందనన్నారు. ఇప్పటికే పోలియో దాదాపు నిర్మూలింపబడినప్పటికీ, ముందు జాగ్రత్తగా పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందని తెలిపారు
జిల్లాలో 5 సం.రాల లోపు చిన్నారులు సుమారు 1,78,150 మంది కి పోలియో చుక్కలను వేసేందుకు 1615 పోలియో కేంద్రాలను,3230 బృందాలనుఏర్పాటు చేయడం జరిగిందనన్నారు. జిల్లాలోని 788 హైరిస్క్ ప్రాంతాలలో ఐదేళ్ల లోపు వయసున్న చిన్నారులందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి, వారి భవిష్యత్తును సురక్షితం చేయాల్సిన బాధ్యత తల్లి దండ్రులపై ఉందని తెలిపారు. 54 మొబైల్ బృందాలు ఇందుకోసంపనిచేస్తున్నాయన్నారు. ఒక్క చిన్నారి



కూడా ఈ చుక్కల కార్యక్రమానికి దూరం కాకూడదని, క్షేత్ర స్థాయిలో అధికారులు మరియు ఆరోగ్య కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి వంద లక్ష్యాన్ని చేరుకోవాలనన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందన్నారు.ఈ నెల 22,23 వ తేదీలలో రెండు రోజుల పాటు ఆరోగ్య కార్య కర్తలు గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి పోలియో చుక్కలను వేస్తారని,ప్రతి చిన్నారికి పోలియో చుక్కలను వేసే బాధ్యత వైద్య సిబ్బంది తోపాటు వారి చిన్నారులకు పోలియోచుక్కలను వేయించు కోవడం తల్లిదండ్రులు తమ బాధ్యత గా భావించాలన్నారు.

## శ్రీ వారి శాశ్వత అన్నదాన ట్రస్ట్ కి విరాళం.

**జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా డిసెంబర్ 21 ద్వారకాతిరుమల.**
ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి శాశ్వత అన్నదాన ట్రస్ట్ కి ఆదివారం కంద్రికగూడెం వాస్తవ్యులు తండా కళ్యాణ చక్రవర్తి దంపతులు 1,01,116/-రూపాయలు ఆలయ కార్యాలయంలో జమ చేశారు. దాతలకి దేవస్థానం ఏఈఓ నటరాజు విరాళం బ్రాండు ను అందజేసి దాత కుటుంబానికి స్వామివారి ప్రత్యేక దర్శనాన్ని కల్పించారు.



## పల్స్ పోలియో కార్యక్రమం లో పాల్గొన్న పంగులూరి అంజయ్య



**జనసముద్రంన్యూస్, కారంపూడి, డిసెంబర్ 21**
పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం కారంపూడి పట్టణంలో ఆదివారం పల్స్ పోలియో చుక్కల కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో టీడీపీ ఏపీ స్టేట్ ప్రధాన కార్యదర్శి డీసీ -4 ఛైర్మన్ పంగులూరి అంజయ్య పాల్గొని చిన్నారులకు పోలియో డ్రాప్స్ వేయటం జరిగింది. ఆయన తో పాటు ఆరోగ్య కార్యకర్తలు కూడా పాల్గొన్నారు.

## మాచర్ల పట్టణం లోని 24, 25 వ వార్డు లలో పల్స్ పోలియో కార్యక్రమంను ప్రారంభించిన దొడ్డా. చందు , కోమటి. వీరు

**జనసముద్రంన్యూస్, మాచర్ల, డిసెంబర్ 21**
నేడు ఏపీ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని మాచర్ల నియోజకవర్గ శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదేశాల మేరకు పల్నాడు జిల్లా మాచర్ల టౌన్ నందు ప్రారంభించి, చిన్నారులకు పోలియో చుక్కలు వేయించటం జరిగింది. ఈ సందర్భంగా కోమటి వీరు, దొడ్డా చందు మాట్లాడుతూ.. 5 సంవత్సరాల లోపు ప్రతి ఒక్క చిన్నారికి పోలియో చుక్కలు వేయించాలని, రెండు పోలియో చుక్కలు వేయించుకొంటే ముందు ముందు రాబోయే అంగ వైకల్యాన్ని రాకుండా నివారించవచ్చునని, ఈ రెండు చుక్కలు బిడ్డని పోలియో రాకుండా రక్షిస్తాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దొడ్డా వెంకటేష్ , గోబ్బూరి లక్ష్మణ్ ,
ఏఎన్ఎం,ఆశావర్కర్ ,
మెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## వైభవంగా శ్రీవారి గ్రామోత్సవం.

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా డిసెంబర్ 21 ద్వారకాతిరుమల.**
ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి క్షేత్రంలో ధనుర్మాస ఉత్సవాలను పురస్కరించుకొని ఐదవ రోజు శ్రీవారి తిరువీధి సేవ భక్తులకు నేత్రపర్వమైంది. శనివారం ఆలయ ఆవరణలో తొళక్క వాహనంపై స్వామి, అమ్మవార్లుతో పాటు గోదాదేవి ఉత్సవమూర్తులను ఉంచి అర్చకులు ప్రత్యేక పుష్పాలంకరణ చేశారు .అనంతరం పురవీధుల్లో గజలక్ష్మి, అశ్వాముతో మేళ తాళాలు, మంగళ వాయిద్యాల నడుమ స్వామివారి గ్రామోత్సవం కనుల పండువగా జరిగింది. భక్తులు అత్యంత భక్తి శ్రద్దలతో స్వామివారి ని దర్శించారు. తిరువీధి సేవ అనంతరం స్వామి అమ్మవార్లను ధనుర్మాస మండపంలో కొలువు తీర్చి ప్రత్యేక పూజలు నిర్వహించి హారతులు ఇచ్చారు.



# "మా కాలనీకి రోడ్లు, లైట్లు వేయించండి వెంకట్రావు అంకుల్......!"

**●చిన్నారి నికిత ఆవేదన**

గన్నవరం (పొట్టిపాడు) జనసముద్రం ప్రతినిధి సురేష్

"అంకుల్.. మా కాలనీలో రోడ్లు అస్సలు బాలేవు, రాత్రి పూట చీకటిగా ఉంటోంది. ప్లీజ్, మాకు రోడ్లు, వీధిలైట్లు వేయించండి" అంటూ పొట్టిపాడు కాలనీకి చెందిన చిన్నారి నికిత గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ని కోరుతోంది. మౌలిక సదుపాయాలు లేక పొట్టిపాడు కాలనీవాసులు పడుతున్న ఇబ్బందులను ఈ చిన్నారి తన మాటల్లో అధికారుల దృష్టికి తీసుకువచ్చింది.

**సమస్యల సుడిగుండంలో కాలనీ....**

నడవలేని రోడ్లు, కాలనీలోని రోడ్లు అన్నీ మట్టి రోడ్లే. వర్షం పడితే బురదతో నిండిపోతున్నాయి.



స్కూలు బస్సు ఎక్కాలన్నా, నడిచి వెళ్లాలన్నా చిన్నపిల్లలు పడిపోతున్నారని నికిత వాపోయింది. చీకటిలో కాలనీ: వీధి దీపాలు లేకపోవడంతో సాయంత్రం 6 దాటితే కాలనీ అంధకారంలో మునిగిపోతోంది. కనీసం బయట ఆడుకోవడానికి కూడా వీలు లేకుండా ఉందని చిన్నారి ఆవేదన వ్యక్తం చేసింది.

**ఎమ్మెల్యేపై నమ్మకంతో..**

నియోజకవర్గ అభివృద్ధిలో దూసుకుపోతున్న ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తప్పకుండా తమ సమస్యను పరిష్కరిస్తారని, తమ కాలనీకి వెలుగులు నింపుతారని ఆ చిన్నారి ఆశాభావం వ్యక్తం చేస్తోంది.

**స్థానికుల మద్దతు.....**

చిన్నారి నికిత చేస్తున్న ఈ విన్నపానికి కాలనీ వాసులందరూ మద్దతు తెలుపుతున్నారు. తమ పిల్లల భవిష్యత్తును, ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు వెంటనే స్పందించి రోడ్లు, డ్రైనేజీ మరియు వీధి దీపాల ఏర్పాటుకు నిధులు మంజూరు చేయాలని పొట్టిపాడు కాలనీ ప్రజలు కోరుతున్నారు.

# పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దాం. మండిపల్లి నిచ్చల నాగిరెడ్డి

లక్కిరెడ్డిపల్లి. జనసముద్రం న్యూస్ డిసెంబర్ 21

లక్కిరెడ్డిపల్లి మండలంలో ఆదివారం రోజున పల్స్ పోలియో కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కుమారుడు రాయచోటి యువనేత మండిపల్లి నిచ్చాల్ నాగిరెడ్డి పాల్గొని పల్స్ పోలియో కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలియో రహిత సమాజాన్ని నిర్మించి పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు నాంది పలకాలని రెండు పోలియో చుక్కలతో పిల్లల బంగారు భవిష్యత్తుకు పునాది అని తెలిపారు. కావున అప్పుడే పుట్టిన పిల్లలు నుండి ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు పోలియో చుక్కలు ఇప్పించాలని తల్లిదండ్రులకు,వైద్య సిబ్బందికి





తెలియజేశారు. పోలియో అనేది నయం కాని వ్యాదిని కానీ దానిని పోలియో చుక్కలతో నివారించేందుకు కేంద్ర ప్రభుత్వం మరియు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టి పోలియో రహిత సమాజం నిర్మించేందుకు కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలటీటీపీ అధ్యక్షుడు యనమల మదన్ మోహన్ తో పాటు, బాబుల్ రెడ్డి, జె కె. రెడ్డి, భాస్కర్ రెడ్డి, శంకర్, మళ్ళీ, మాక్సూద్, చింతకుంటపల్లి బాబు,అశోక్, రవి శంకర్ రాయల్, డీలర్ అన్వార్, గురుస్వామి వెంకటేష్ యాదవ్, కావలి ఆంజనేయులు, ప్రసాద్, ఓబులేష్, ధర్మారెడ్డి, శ్రీరాములు, శ్రీనివాసులు, సాయి,కుళాయిప్ప, టీచర్ రామచంద్ర, బోనాల దాన, గంగయ్య, తదితరులు పాల్గొన్నారు

# క్రీస్తుమార్గంలో చూపిన పయనించాలి : యార్లగడ్డ

గన్నవరం : జనసముద్రం ప్రతినిధి సురేష్

ఏసుక్రీస్తు బోధనలు అనుసరణీయమని, ఆయన చూపిన మార్గంలో పయనిస్తే సమాజంలో శాంతి నెలకొల్పేందుకు దోహదపడుతుందని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అభిప్రాయపడ్డారు. గన్నవరం మండలం, ముస్తాబాద గ్రామంలోని ఆర్.సి.యం చర్చి ఆధ్వర్యంలో యేసు దివ్య కారుణ్యమూర్తి పుణ్యక్షేత్రం వద్ద క్రీస్తు జయంతిని పురస్కరించుకుని జూబ్లీ సంబరాలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం రాత్రి జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు పాల్గొన్నారు. ఈసందర్భంగా క్రైస్తవ సోదర, సోదరీమణులకు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, యేసు క్రీస్తు బోధించిన ప్రేమ, శాంతి, సహనం విలువలు సమాజంలో నిలిచిపోవాలని ఆకాంక్షించారు. సాటి




మనుషులను ప్రేమించి ఆదరించాలన్న క్రీస్తు మార్గం ఆచరణీయమన్నారు. మత సామరస్యాన్ని పెంపొందించే ఇలాంటి కార్యక్రమాలు సమాజానికి మార్గదర్శకమని యార్లగడ్డ పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో గన్నవరం, బాపులపాడు మండల టిడిపి అధ్యక్షులు గూడపాటి తులసి మోహన్, దయాల రాజేశ్వరరావు, టిడిపి నాయకులు మేడేపల్లి రమ, బోడపాటి రవి, గుజ్జర్లపూడి బాబురావు, పాలడుగు మల్లికార్జునరావు, కొసరాజు



సాయిరాం, కడియాల రాజశేఖర్, కూరేటి వాసు, గరిమెళ్ళ నరేంద్ర, జనసేన నాయకులు చిమట రవివర్మ, పల్లి కార్తీక్ మరియు తెలుగు యువత నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. కాగా హైదరాబాదులో ఉన్న ఎమ్మెల్యే వెంకట్రావు శనివారం రాత్రి విమానంలో గన్నవరం విమానాశ్రయానికి చేరుకొని విమానాశ్రయం నుండి క్రిస్మస్ వేడుకల్లో పాల్గొనేందుకు నేరుగా ముస్తాబాద వచ్చారు.

# డిసెంబర్ 29 వ తేదీన రామాపురంలో హిందూ బంధువుల సమ్మేళనం

రామాపురం జనసముద్రం న్యూస్ డిసెంబర్ 21

అన్నమయ్య జిల్లా రామాపురం మండలం రామాపురం మండల కేంద్రమైన శ్రీ హరిహర ఆలయం నందు ఈనెల 29న హిందూ సమ్మేళనం జరుగుతుంది అని రామాపురం మండల విశ్వహిందూ పరిషత్ కార్యనిర్వాహకులు అయోధ్య పురం చిన్ రెడ్డి మరియు విశ్వ విందు పరిషత్ మండల ఉపాధ్యక్షుడు వీరారెడ్డి తెలిపారు భారతదేశానికి ఆత్మ ప్రాణం హిందూ ధర్మము అని సంస్కృతి మరియు హిందూ సమాజం అటువంటి హిందూ సమాజాన్ని చేసినవంతం చేసి సమైక్యపరిచి మన దేశాన్ని విశ్వ గురువుగా



నిర్మాణం చేయాలని లక్ష్యంతో రాష్ట్రీయ స్వయం సేవక సంఘం 1920 లో ప్రారంభించబడినది సంఘం ప్రయాణంలో దూర సంవత్సరాల నిరంతర కృషి చేసి మన సఫల కార్యక్రమాన్ని ఒక్కసారి సింహ లోకనం చేసుకుంటూ భవిష్యత్తు సాధన మార్గాన్ని దర్శిస్తూ హిందూ బంధువులందరూ భాగస్వామ్యాన్ని కోరుకుంటూ హిందూ సమ్మేళనం ఏర్పాటు చేయడం జరిగినది కావున సమస్త హిందూ బంధువులు ఈ కార్యక్రమంలో కుటుంబ సమేతంగా పాల్గొని హిందూ సమైక్యతను సఫలావృతం కేటవలసిందిగా వారు తెలిపారు ఈ కార్యక్రమంలో

శ్రీ కమలానంద భారతి స్వామి భువనేశ్వర పీఠం వారు వస్తారని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా విశ్వహిందూ పరిషత్ ఉపాధ్యక్షులు కొవ్వూరు వీరారెడ్డి. అయోధ్య పురం ప్రసాద్ రెడ్డి. చిన్ రెడ్డి, దొర నాయుడు. వెంకటరమణ. సాయిబాబా. వెంకటనారాయణ రెడ్డి. మంజునాథ రెడ్డి. భాస్కర్ రెడ్డి. సీతారామయ్య పాల్గొన్నారు

# ఓణీల ఫంక్షన్ లో ఎమ్మెల్యే చిర్రి

జనసముద్రం న్యూస్ పోలవరం ప్రతినిధి

మేనమామ ఆశీస్సులతో పసుపులేటి బాలాజీ

జీలుగుమల్లి న్యూస్ డిసెంబర్ 21



ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం బర్రింకలపాడు ఉదయ భాస్కర కాలనీలో నివాసముండే చిలకంటి నాగేశ్వరరావు కుమార్తె ఓనీల ఫంక్షన్‌కు హాజరై ఆశీర్వదించిన పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు

ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో మండల ప్రెసిడెంట్ రాము, నాలి శ్రీను, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, స్థానికులు పాల్గొన్నారు.

# తాటియాకులగూడెం గ్రామం తొంట వెంకటేశ్వరరావు పుష్పాలంకరణ వేడుకలో పోలవరం ఎమ్మెల్యే చిర్రి

జనసముద్రం న్యూస్ పోలవరం ప్రతినిధి

జీలుగుమల్లి న్యూస్ డిసెంబర్ 21



ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం తాటి యాకులగూడెం గ్రామంలో తొంట వెంకటేశ్వరరావు కుమార్తెల ఓణీల ఫంక్షన్‌కు హాజరై ఆశీర్వదించిన పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుటుంబ సభ్యులను ఆత్మీయంగా అభినందించి, నూతన జీవన ప్రయాణం సుఖసంతోషాలతో సాగాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పసుపులేటి రాము, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శ్రీనివాస కళ్యాణం క్రతువు లో పాల్గొన్న ఎంపీ లావు, ఎమ్మెల్యే జూలకంటి

జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, పిడుగురాళ్ల, డిసెంబర్ 21



టీటీడీ ఆధ్వర్యంలో పల్నాడు జిల్లా పిడుగురాళ్ల పట్టణంలోని జానపాడు రోడ్డు లో శనివారం రాత్రి గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు కమనీయంగా నిర్వహించిన శ్రీ శ్రీనివాస కళ్యాణం క్రతువు కార్యక్రమంలో నర్సరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు, మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పాల్గొన్నారు.

# ప్రపంచ ధ్యాన దినోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

జన సముద్రం న్యూస్ పోలవరం ప్రతినిధి

డిసెంబర్ 21 జీలుగుమల్లి న్యూస్

ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం ప్రపంచ ధ్యాన దినోత్సవాన్ని పురస్కరించుకొని జీలుగుమిల్లి మండలం కామయ్యపాలెం గ్రామంలో రామచంద్ర మిషన్ వారి ఆధ్వర్యంలో హార్ట్‌ఫుల్‌నెస్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.






ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ధ్యానం మనసుకు ప్రశాంతతను అందించడమే కాకుండా శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుందని, నేటి ఒత్తిడితో కూడిన జీవనశైలిలో ప్రతి ఒక్కరూ ధ్యానాన్ని అలవాటు చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ధ్యానం ద్వారా వ్యక్తిగత జీవితం మాత్రమే కాక సమాజంలో సానుకూల మార్పు సాధ్యమవుతుందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షులు పసుపులేటి రాము, గ్రామ అధ్యక్షులు బండారు అనిల్ కుమార్, జీలుగుమిల్లి సొసైటీ అధ్యక్షులు సరిపెల్లి సత్యనారాయణ రాజు, అంకంపాలెం ఎంపీటీసీ నాలి శ్రీనివాస్, కూటమి నాయకులు గూడెల్లి లక్ష్మీనారాయణ, గూడపాటి అరుణ్ కుమార్, బండారు ధనబాబు, టీడీపీ మండల అధ్యక్షులు పానుగంటి శ్రీనివాస్,తోట బాలు, వెల్నెస్ సెంటర్ కోఆర్డినేటర్ బద్దె ముత్యాలరావు, జోనల్ ఇంచార్జ్ అప్పారావు, వాలంటీర్లు రావుల సత్యనారాయణ, బద్దె వెంకటేశ్వరరావు,రావుల సర్వేశ్వరరావు, పేరం ఐతమ్మ రాజు, కుసినే రవి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# తాటియాకులగూడెం గ్రామంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

**గ్రామ అధ్యక్షులు మామిళ్ళ కనకరాజు ఆధ్వర్యంలో**

జనసముద్రం న్యూస్ పోలవరం ప్రతినిధి

జిలుగుమల్లి న్యూస్ డిసెంబర్ 21





ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ సీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా తాటియకుల గూడెం గ్రామంలో వైయస్సార్ విగ్రహాన్ని శుభ్రపరిచి ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి కటింగ్ చేసిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆర్టిఐ వింగ్స్ సెక్రటరీ తగరం రాంబాబు

గ్రామ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మామిళ్ల కనకరాజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆధార్ పార్టీ అధ్యక్షులు కంటే కేశవరావు గౌడ్ గ్రామ పార్టీ కార్యకర్తలు తదితరులు%జ% పాల్గొన్నారు పలువురు మహిళలు రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి నివాళులర్పించి జగన్ గారికి జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం

సోమవారం ,డిసెంబర్,22.2025

## సర్పంచ్‌ల ఫోరం కమిటీ అధ్యక్షుడిగా పుల్లూరి శ్రీధర్ రావు ఏకగ్రీవ ఎన్నిక





**ఎల్కతుర్తి, డిసెంబర్ 21 (జనసముద్రం)**

ఎల్కతుర్తి మండలంలోని నూతన సర్పంచుల ఐక్యతకు ప్రతీకగా సర్పంచ్‌ల ఫోరం కమిటీని ఏర్పాటు చేయగా, ఆ కమిటీ అధ్యక్షుడిగా వీర నారాయణపూర్ గ్రామానికి చెందిన పుల్లూరి శ్రీధర్ రావును సర్పంచులు

ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఎల్కతుర్తి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ భవన్‌లో ఈ సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశానికి ఎల్కతుర్తి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్గేటి ఇంద్రసేనారెడ్డి అధ్యక్షత వహించగా, ఎల్కతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సూకినే సంతాజి ముఖ్యఅతిథిగాపాల్గొన్నారు.

**ఈ సందర్భంగా** మండలంలోని వివిధ గ్రామాల నుంచి ఎన్నికైన సర్పంచులు పెద్ద సంఖ్యలో హాజరై, గ్రామాల అభివృద్ధి, సర్పంచుల మధ్య సమన్వయం, ప్రభుత్వ పథకాలను ప్రజలకు సమర్థవంతంగా అందించే అంశాలపై చర్చించారు.

అనంతరం సర్పంచ్‌ల ఫోరం కమిటీ అధ్యక్షుడి ఎన్నికకు వెళ్లగా, మెజారిటీ సర్పంచుల సమ్మతితో పుల్లూరి శ్రీధర్ రావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.తనను ఈ బాధ్యతకు ఎన్నుకున్న సర్పంచులందరికీ పుల్లూరి శ్రీధర్ రావు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే తన నియామకానికి సహకరించిన రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌కు ప్రత్యేకంగా ధన్య వాదాలు తెలియజేశారు. సర్పంచుల ఐక్యతతో మండల అభివృద్ధికి కృషి చేస్తానని, ప్రతి గ్రామ సమస్యను ప్రభుత్వదృష్టికి తీసుకెళ్లే బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తిస్తానని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

## జగనన్న జన్మదినం సందర్భంగా కేకులు బిస్కట్లు పంపిణీ



**జనసముద్రం న్యూస్,జ్ఞానాపురం,విశాఖపట్నం,డిసెంబర్22**

జననేత ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినం **సందర్భంగా** మాజీ విశాఖ జిల్లా బీసీ సెల్ జాయింట్ సెక్రటర్,సోషల్ మీడియా నాయకులు మామిడి మోహన్,మరియు తిరుగులేని జగనన్న వీరాభిమాని,తిరుగులేని సోషల్ మీడియా నాయకులు బూర మహేంద్ర యాదవ్ ఆధ్వర్యంలో

నిరాశ్రయులకు కేకులు బిస్కట్లు పంపిణీ చేశారు,, **ఈ సందర్భంగా** తాము చంద్రబాబు సూపర్ సిక్స్ పథకాలను నమ్మి మోసపోయామని 2029 ఎన్నికలలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నీ అఖండ మెజారిటీతో గెలిచి జననేత వై ఎస్ జగన్మోహన్ తిరిగి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తప్పనిసరిగా ముఖ్యమంత్రి అవుతారని తమ యొక్క అశాభావన్నీ వ్యక్తం చేశారు,, ఈ కార్యక్రమమూలో వేలి,రాజు,శ్రీను, జోజీ,దాసు,శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు,,

## తెలుగుబాప్టిస్ట్ చర్చిలో బైబిల్ పోటీలు.

**పుల్లల చెరువు,డిసెంబర్ 22 జన సముద్రం న్యూస్.**

మండల కేంద్రమైన పుల్లల చేరువులోని ఇమ్మానియల్ తెలుగు బాప్టిస్ట్ చర్చిలో విద్యార్థులకు బైబిల్ పోటీ పరీక్షలను మండల పరిషత్ ఉపాధ్యక్షులు లింగంగుంట్ల. రాములు ఆదివారం నిర్వహించారు

ఈ పోటీల్లో విజేతలకు మొదటి బహుమతి 1116 రూపాయలు,ద్వితీయ బహుమతి 516 రూపాయ లను క్రిస్మస్ పర్వదినం రోజున అందజేయనున్నట్లు వైస్ ఎంపిపి రాములు తెలిపారు.

ఈకార్యక్రమంలోఫాస్టర్ఆర్.ఆనందరావు,యల్లమందయ్య,



లక్ష్మణ్ లు పాల్గొన్నారు.

## సర్వ శక్తిమంతుని మందిరంలో సెమి క్రిస్మస్ వేడుకలు.



**పుల్లల చెరువు,డిసెంబర్ 22 జనసముద్రం న్యూస్.**

మండలకేంద్రమైన పుల్లల చెరువు ఎస్సీ పాలెంలో సర్వశక్తిమంతుని ప్రార్థనా మందిరంలో ఆదివారం సెమి క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

**ఈ సందర్భంగా** సండే స్కూల్ విద్యార్థినులు క్రీస్తు గీతాలను ఆలపించి,నాట్య ప్రదర్శన నిర్వహించారు.క్రిస్మస్ కేకును కట్ చేసి క్రిస్మస్,శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

వితంతువులకు వస్త్రాలను అందజేశారు.

ఈ కార్యక్రమంలో ఫాస్టర్లు లక్ష్మణ్,మేరీ,సంఘస్థులు, చిన్నారులు పాల్గొన్నారు.

## పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నేత కొత్తపల్లి సుబ్బారావు.

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా డిసెంబర్ 21 ద్వారకాతిరుమల.**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమం లో భాగంగా ద్వారకాతిరుమల మండలం తిమ్మాపురం గ్రామంలో

ఎంపీయుపి స్కూల్ లో ఆదివారం నిర్వహించిన జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొన్న ద్వారకాతిరుమల మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొత్తపల్లి సుబ్బారావు బాలలకు పోలియో చుక్కలు వేసి అనంతరం ఆయన

మాట్లాడుతూ నిండు జీవితానికి రెండే చుక్కలు అని పేర్కొంటూ, పల్స్ పోలియో చుక్కలు అంగవైకల్యం నుంచి పిల్లలను కాపాడే అద్భుతమైన రక్షణ కవచమన్నారు . అప్పుడే పుట్టిన శిశువుల నుంచి ఐదు సంవత్సరాలలోపు ఉన్న ప్రతి చిన్నారికి తప్పనిసరిగా హై స్కూల్లో అదనంగా వేయించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు.



## కూర్మావతారంలో శ్రీ సీతారామచంద్రస్వామి వారినిదర్శించుకున్న భక్తులు.

**జనసముద్రం న్యూస్ డిసెంబర్ 21**

**బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం.**

దివ్య క్షేత్రం భద్రాచలంలో శ్రీరామునికి ఇష్టమైన ఆదివారంశ్రీరాముని కూర్మావతార0 గా అలంకరించటం జరిగింది

శ్రీసీతా రామ చంద్ర స్వామి వారిని కూర్మావతారంగా దర్శించుకున్న భక్తులు భక్తి పారవశ్యంతో జైశ్రీరామ్ జై జై భద్రాచలం సీతా రామ్ అంటూ స్వామివారిని స్మరించుకున్నారు. అనంతరం భక్తులు స్వామివారి నగర ఊరేగింపులో పాల్గొని జైశ్రీరామ్అంటూభక్తి భావంతో స్వామివారి ఊరేగింపులో పాల్గొన్నారు.






## వైసీపీ నాయకులపై అక్రమ కేసులు బనాయించడం దుర్మార్గం

**పుల్లలచెరువు, జనసముద్రం న్యూస్ 22.**

కూటమి ప్రభుత్వం వైసిపి నాయకులపై అక్రమ కేసులు బనాయించడం దుర్మార్గమని వైఎస్సార్ సీపీ మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉడుముల.అరుణారెడ్డి అన్నారు.మండల కేంద్రమైన పుల్లల చేరువులోని వైఎస్సార్ సెంటర్లో వైసీపీ అధినేత,మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి 53 వ పుట్టిన రోజు వేడుకలను వైసిపి శ్రేణులు ఆదివారం ఘనంగా నిర్వహించారు.

దివంగత నేత,మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డివిగ్రహానికి పూలమాలలు వేసి,ఘనంగా నివాళులర్పించారు.కేకు కట్ చేశారు.

ఈ సమావేశాన్నివైసీపీ మండల కన్వీనర్ దోమకాల.వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు.

ఈ సమావేశంలో మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉడుముల.అరునా రెడ్డి మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం గత ఎన్నికలలో ఇచ్చిన హామీలను గాలికొదిలేసి రాష్ట్ర ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు.తాము ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా,అన్ని నెరవేర్చినట్లుగా కూటమి ప్రభుత్వం తప్పుడు ప్రచారం చేసుకొంటుందని ఆమె ఆరోపించారు.గత వైసిపి ప్రభుత్వం లో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పేద ప్రజల ఆర్థికాభివృద్ధికి కృషి చేశాడన్నారు.పార్టీ,కుల,మతాల కతీతంగా అన్ని వర్గాల వారి అభ్యున్నతికి గత వైసిపి ప్రభుత్వం చేసిన కృషి మరువలేని దన్నారు.కూటమి ప్రభుత్వం వైసిపి నాయకులపై అక్రమ కేసులు బనాయించి జైళ్ల



కు పంపడం ఆన్యాయమన్నారు.

కూటమి ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయన్నారు.

మండల పరిషత్ ఉపాధ్యక్షులు లింగంగుంట్ల. రాములు మాట్లాడుతూ,2019 లో వైసిపి 150 సీట్లు సాధించి దేశంలోనే గెలుపులో మొదటి స్థానం

సాధించిందన్నారు.నానాక బీజానాం నంబి తంబాణామ్ అన్న చందంగా బిజెపి,జనసేనతో కలిసి 164 సీట్లు తెచ్చుకున్న టిడిపి గొప్పలు చెప్పుకోవడం సిగ్గు చేటన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రెండు సార్లు అధికారంలోకి తెచ్చిన ఘనత దివంగత నేత వైఎస్సార్ ది అని.ఆయన కుమారుడు వైఎస్ జగన్మోహనరెడ్డి తండ్రి అడుగుజాడల్లో నడిచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధికి కృషి చేసాదన్నరు.గతంలో పార్టీ లు చూడకుండా అందరికి సంక్షేమ పథకాలు అందించామని,కానీ సంక్షేమ పథకాలను వైసిపి వారికి రాకుండా కూటమి నాయకులు అడ్డుకుంటున్నారని ఆయన ఆరోపించారు.కూటమినాయకులు దోచుకోవడం, దాచుకోవడమే పనిగా పెట్టుకున్నారన్నారు.



కూటమి నాయకులు మండల అభివృద్ధి పై దృష్టి పెట్టాలన్నారు.రాబోయే ఎన్నికల్లో వైసిపి విజయం తథ్యమన్నారు.

ఈ కార్యక్రమంలో జడ్పిటిసి వాగ్యానాయక్,వైసిపి రాష్ట్ర మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉడుముల.అరుణారెడ్డి,ఎస్సి సెల్ రాష్ట్ర నాయకులు, మండల పరిషత్ ఉపాధ్యక్షులు లింగంగుంట్ల. రాములు,మండల కన్వీనర్ దోమకాల.వెంకటేశ్వర్లు జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి కొర్లకుంట.జానకీ రఘు, చాపలమడు గు సర్పంచ్ తమ్మినేని. సత్యనారాయణరెడ్డి,వైసీపీనాయకులు వేముల. వెంకటేశ్వర్లు,కె.రమణారెడ్డి,జె. వెంకటరెడ్డి,సుబ్బయ్య యాదవ్,ఎం.వాసు,కె.కాశయ్య,షేక్.బాజీ,డి. ఖాసీంవలి,ఎల్.ప్రసాద్,గొడుగు.ఆంజనేయులు,వి.అంజి,మహిళా నాయకురాలు వేముల.రమణమ్మ, వివిధ గ్రామాల వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.కంచర్ల దినేష్, హరి నాయక్, ఎల్ ప్రసాద్, సుందర రావు

## ఘనంగా వైయస్ జగన్ పుట్టినరోజు వేడుకలు.



**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా**

**డిసెంబర్ 21 ద్వారకాతిరుమల.**

వైయస్సార్సీపి అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఆదివారం పార్టీ నేతలు, కార్యకర్తలు అభిమానులు వైఎస్ జగన్ జన్మదిన వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు..



ద్వారకా తిరుమల అంబేద్కర్ సెంటర్ ఉగాది మండపం ఎదురుగా వైయస్ విగ్రహానికి ముందుగా తూర్పుగోదావరి జిల్లా ఉపాధ్యక్షులు బొండాడ మోహిని వెంకన్న బాబు మండల అధ్యక్షుడు ప్రతాప్ నేని వాసు టౌన్ ప్రెసిడెంట్ అచ్యుత ఏసుబాబు పూలమాలలు వేసి అనంతరం వైయస్ జగన్మోహన్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ కేక్ కటింగ్ చేశారు. జగన్మోహన్ రెడ్డి పేరు మీద శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.నాయకులు జగన్మోహన్ రెడ్డికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ ప్రెసిడెంట్ పెద్దిరెడ్డి నాగేశ్వరరావు, గుర్రాల లక్ష్మణ్, గోపాల్ నాగేశ్వరరావు, ముక్కుర్తి వెంకటరావు, చిలుకూరి చంద్రశేఖర్, బొండాడ సాత్విక రావు, నడికట్టు సీతారామాంజనేయులు, రుద్ర శివాజీ, దూలపల్లి ప్రసాద్, కొల్లి సుబ్బారావు, వనమాల ఉమామహేశ్వరరావు, షేక్ అన్సారీ భాష, రుద్ర సురేష్, రామాయణం కేశవాచార్యులు, బొంతు సింహాచలం, కోమ్మర కన్నయ్య, ఆటో యూనియన్ సంఘం సభ్యులు, వైసీపీ మండల గ్రామ నేతలు, అభిమానులు , కార్యకర్తలు అధిక సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు ప్రజలకు అందించడమే ప్రభుత్వలక్ష్యం.

### తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు నిశ్చల్ నాగిరెడ్డి

**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ డిసెంబర్ 21**

లక్కిరెడ్డిపల్లి మండలంలో నాల్గవ రోజు జరుగుతున్నటువంటి పల్లెబాట కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లి మండల అధ్యక్షుడు యనమల మదన్మోహన్ తో కలిపి రాయచోటి తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు మంత్రి కుమారుడు మండిపల్లి నిశ్చల్ నాగిరెడ్డి కలిసి పాల్గొన్నారు.

**ఈ సందర్భంగా** ఆయన మాట్లాడుతూ...

కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టి సంక్షేమ పథకాలు ప్రజలకు త్వరగా అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. తెలుగుదేశం పార్టీతోనే ప్రజా సమస్యలు తీరుతాయని ప్రజా సమస్యల కోసం కూటమిప్రభుత్వంపెద్దపీటవేస్తుందని తెలియజేశారు. పాలెం గొల్లపల్లి గ్రామం,చిన్నపోతులవాండ్ల పల్లి, నడింపల్లి, ఎగువపల్లి,బురుజుపల్లి, హరిజనవాడక, మామిడిగారిపల్లి లో విస్తృతంగా పర్యటించి ప్రజల సమస్యలుఅడిగితెలుసుకొనివారికి కావాల్సినటువంటి మౌలిక వసతులు త్వరలోనే పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలియజేశారు. కొన్ని సమస్యలు ఫోన్లో అధికారులతో మాట్లాడి అక్కడికక్కడే పరిష్కరించడం జరిగింది. మారుమూల గ్రామాలైనటువంటి పాలెం



గ్రామానికి సెల్ టవర్ నిర్మించి ఇంటర్నెట్ సౌకర్యం కల్పించాలని గ్రామస్తులు కోరారు

ఈ కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లి మండలాధ్యక్షుడు యనమల మదన్మోహన్, మార్కెట్ యార్డ్ చైర్మన్ డాక్టర్ ఎస్ఎండి షఫీ నాయక్,క్లస్టర్ ఇంచార్జ్ శంకరపు జయరాం, కోనంపేట సర్పంచ్ లక్ష్మీనారాయణ,దప్పేపల్లి సర్పంచ్ కేశవులు, సింగిల్ విండో అధ్యక్షులు దేవానంద్ రెడ్డి, యాగంటి పాపయ్య,మండ్ల రామాంజనేయులు,గన్మెన్ రాజు, బాబుల్ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి, ఉమా,ధర్మరాజు, బోనాలధన, మల్లి, శంకర్, సాయి, రవిశంకర్ రాయల్, డీలర్ అన్వర్, సయ్యద్ మసూద్,




పకీరయ్య, దళిత వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడుఓబులేసు, ప్రసాద్,కావాలి ఆంజనేయులు, కాల్వ ఆనంద్,మాజీ ఎంపీటీసీ గంగయ్య,హేమంత్, యోగంజుల్ రెడ్డి, బీదగాని రమణయ్య, గంగయ్య నాగమల్లయ్య నాయుడు, కదిరప్ప నాయుడు, పైడికాలువ ఓబులేసు, గురుస్వామి వెంకటేశ్వర్లు, తెలుగు యువత ధర్మారెడ్డి, బాలే పెద్ద రెడ్డయ్య యాదవ్, ఐ టి డి పి అధ్యక్షుడు రౌతు శివ శంకర్,సుబ్బారెడ్డి, కాజా, సిద్ధక వెంకట్రామిరెడ్డి, జనార్దన్ రెడ్డి, చింతకుంటపల్లె బాబు, రామచంద్ర, కావలి కిరణ్, వెంకటనారాయణ, డీలర్ అన్వర్ భాష, టిడిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

## జగన్ పుట్టిన రోజు సందర్భంగా “ఎక్స్” వేదికగా శుభాకాంక్షలు తెలిపిన ఏపీ సిఎం చంద్రబాబు నాయుడు

**జనసముద్రంన్యూస్, డిసెంబర్ 21**

ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్ పుట్టిన రోజు **సందర్భంగా** ఏపీ ప్రస్తుత సీఎం చంద్రబాబు నాయుడు శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఎక్స్ లో ఓ పోస్టు పెట్టారు. “వైఎస్ జగన్ గారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు. మంచి ఆరోగ్యంతో దీర్ఘాయుష్షు పొందాలని కోరుకుంటున్నా” అంటూ సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు. ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్ కూడా జగన్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయురారోగ్యాలతో జగన్ సుదీర్ఘకాలం ప్రజాసేవలో కొనసాగాలని ఆయన ఆకాంక్షించారు. మంత్రి నారా లోకేశ్ కూడా మాజీ ముఖ్యమంత్రి జగన్ కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలుపుతూ ట్వీట్ చేశారు. విజయసాయి రెడ్డి సోషల్ మీడియా




వేదికగా జగన్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. కాగా.. జగన్ పుట్టినరోజు **సందర్భంగా** రెండు తెలుగు రాష్ట్రాల్లో ఉన్న అభిమానులు, వైసీపీ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున వేడుకలు నిర్వహించారు. కేక్ కటింగ్ కార్యక్రమాలు, అన్నదానాలతో తమ అభిమానాన్ని చాటుకున్నారు.

## ఘనంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారి జన్మదిన వేడుకలు

### భువనగిరి నియోజవర్గ ఇంచార్జ్ కౌకుంట్ల రాజశేఖర్ రెడ్డి





**జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**
ఆంధ్రప్రదేశ్ మాజీముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి గారి జన్మదిన **సందర్భంగా** వలిగొండ మండలం వైయస్ జగన్మోహన్ రెడ్డి గారి అభిమానులు ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు జరపడం జరిగింది.
ఈ జన్మదిన వేడుకలు వలిగొండ మండలం టేకులసోమవారం గ్రామంలో సాధన మానసిక వికలాంగుల సేవ సంస్థ లో కేక్ కట్ చేసి మానసిక వికలాంగులకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది
ఈ జన్మదిన వేడుకల్లో వైయస్సార్ సిపి నాయకులు కౌకుంట్ల రాజశేఖర్ రెడ్డి,ములుగు రాములు, శ్రీకాంత్ రెడ్డి అలాగే జగనన్న అభిమానులు పబ్బు దినేష్, సాయిని సాయి, పబ్బు శివరాజ్ గౌడ్,మైసోల్ల వినోద్,పోలేపాక నరేష్,పలుసం శివ, బత్తిని మచ్చ గిరి, చేపూరి సిద్దు తదితరులు పాల్గొన్నారు

## చిన్నారులకు ఆయువు పల్స్ పోలియో డ్రాప్స్..!

### ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి



**జనసముద్రంన్యూస్,వెల్దుర్తి మండలం, డిసెంబర్ 21:**
ప్రాణాంతకమైన పోలియోను పారద్రోలి, చిన్నారుల ఆయువుకు పల్స్ పోలియో ఆరోగ్యప్రధాయినిగా మారిందని మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి చెప్పారు. ఆదివారం పల్నాడు జిల్లా వెల్దుర్తి మండలంలోని ఉప్పలపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన పల్స్‌పోలియో శిబిరాలను సందర్శించి, పిల్లలకు పోలియో వ్యాక్సిన్ చుక్కలను అందజేశారు. **ఈ సందర్భంగా** ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ.. సమాజంలో పోలియో మహమ్మారి నివారణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో కృషి చేస్తున్నాయని వివరించారు. పోలియో వంటి రుగ్మతలపై ఉద్యమించడం వంటి చర్యలు మంచి ఫలితాలను ఇస్తోందని ఎమ్మెల్యే వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పలువురు కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొల్లి రవికిరణ్ ని పరామర్శించిన ఎమ్మెల్యే చిర్రి





**జనసముద్రం న్యూస్ పోలవరంప్రతి నిధి**
**జీలుగుమిల్లి న్యూస్ డిసెంబర్ 21**
అశ్వరావుపేట టీవీ9 రిపోర్టర్ కొల్లి రవి కిరణ్ తండ్రి కొల్లిలాజరుఇటీవల మృతిచెందడంతో, వారి నివాసానికి వెళ్లిన పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.
**ఈ సందర్భంగా** మృతుని కుటుంబానికి మనోధైర్యం కల్పిస్తూ, తమ ప్రగాఢ సంతాపాన్ని ఎమ్మెల్యే వ్యక్తం చేశారు.
ఈ కార్యక్రమంలో జనసేన జీలుగుమిల్లి మండల అధ్యక్షులు పసుపులేటి రాము పాల్గొన్నారు.

## మాచర్ల పట్టణం లో జరిగిన పల్స్ పోలియో కార్యక్రమం



**జనసముద్రంన్యూస్,మాచర్ల, డిసెంబర్ 21**
పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మాచర్ల మున్సిపల్ ఛైర్మన్ షేక మదార్ సాహెబ్, మాచర్ల మున్సిపల్ కమిషనర్ వేణుబాబు, మాచర్ల వాసు, షేక్ జానీ భాష, బుల్లెద్దుల శ్యామ్, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించిన పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సతీమణి రమా

**జనసముద్రంన్యూస్, మాచర్ల, డిసెంబర్ 21**
వై.యస్.జగన్మోహనరెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలోని బస్టాండ్ సెంటర్ లో గల దివంగత మహానేత, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి డాక్టర్ వై.యస్.రాజశేఖరరెడ్డి విగ్రహానికి పల్నాడు జిల్లా వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సతీమణి పిన్నెల్లి రమా పూలమాల వేసి నివాళులర్పించారు.
ఈ కార్యక్రమంలో మాచర్ల నియోజకవర్గంలోని వై.యస్.ఆర్.సి.పినాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## పోలియో నిర్మూలనకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

### - ఎంపీడీవో షేక్ ఖాసిం పీరా



**అర్ధవీడు, డిసెంబర్ 21 (జనసముద్రం న్యూస్)**
స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో టీకా కార్యక్రమంలో ఎంపీడీవో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఐదేళ్ల లోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాల్సిన బాధ్యత తల్లిదండ్రులు తీసుకోవాలని, అప్పుడే పోలియో రహిత సమాజాన్ని సాధించగలమని తెలిపారు.
ఈ కార్యక్రమాన్ని డా. అనురాధ, డా. పెన్నా సాగర్ సమక్షంలో ప్రారంభించారు. పిహెచ్ఎన్ రామలక్ష్మమ్మ, మోహన్ రెడ్డి, మహబూబ్ సుభానీతో పాటు ఆసుపత్రి సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.
ప్రభుత్వం చేపడుతున్న ఆరోగ్య కార్యక్రమాలకు ప్రజలు సంపూర్ణ సహకారం అందించాలని, పోలియో నిర్మూలనలో ప్రజాప్రతినిధులు, అధికారులు, వైద్య సిబ్బంది సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని ఎంపీడీవో అన్నారు.

## సీనియర్ వైసీపీ నాయకులకు ఘన సన్మానం

### సన్మానించిన ఉడుముల కోటిరెడ్డి





**జనసముద్రంన్యూస్, డిసెంబర్ 21**
వైసిపి అధిష్టానం ఇటీవల మార్కాపురానికి చెందిన నాయకులకురాష్ట్ర,జాతీయపదవులను ప్రకటించింది. ఈ సందర్భంగా పదవులు పొందిన నాయకులను వైసిపి సీనియర్ నాయకులు ఉడుముల కోటిరెడ్డి ఘనంగా సన్మానించారు. ఆదివారం ఎన్ఎస్ నగర్ లోని కోటిరెడ్డి నివాసంలో వెన్నా హనుమారెడ్డి, మాజీ ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డి, డాక్టర్ మీర్జా షంషీర్ అలీ బేగ్ లను ఆయన ఘనంగా సన్మానించారు.
ఈ సందర్భంగా కోటిరెడ్డి మాట్లాడుతూ మార్కాపురం నియోజకవర్గంలో జగనన్న వెంట నడిచిన సీనియర్ పార్టీ నాయకులను సన్మానించడం అదృష్టంగా భావిస్తున్నట్టు తెలిపారు.
జగనన్న పుట్టినరోజును రాష్ట్రంలోని మహిళలు అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా జరుపుకుంటున్నారాని అన్నారు.జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపించారని గుర్తు చేశారు.జగనన్న పాలనలో అందించిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల వల్ల రాష్ట్ర ప్రజల జీవితాలు మెరుగుపడ్డాయని తెలిపారు.జగనన్న ప్రజల కోసం ప్రవేశపెట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, రాష్ట్రాన్ని అభివృద్ధి చేసిన తీరు ప్రజల హృదయాల్లో నిలిచిపోయారని అన్నారు- పదవి, అధికారం అనుభవించేందుకు కాదు, ప్రజలకు సేవ చేసేందుకే..అని నిరూపించిన ముఖ్యమంత్రి మా జగనన్న అన్నారు.
జగనన్న పాలనలో రాష్ట్ర ప్రజలు తిరిగి స్వర్ణ యుగాన్ని చూడాలని ఆకాంక్షిస్తున్నారని తెలిపారు. స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి గారి ఆశీస్సులతో, మా అందరి అభిమానంతో వందేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరుకుంటూ, జగనన్నకు జన్మదిన శుభాకాంక్షలుతెలియజేస్తున్నాంఅనివారుఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అగసనూరు లో ఘనంగా మాజీ సీఎం జన్మదిన వేడుకలు

**- మాజీ సర్పంచ్ ఆకాష్ రెడ్డి ఆద్వారం లో ఘనంగా జన్మ దిన వేడుకలు**
**- స్వీట్లు పంపిణీలతో భారీ బాణాసంచా సంబరాలు చేసిన యువత**



**కోసిగి, డిసెంబర్ - 21 (జనసముద్రంన్యూస్,):**
మంత్రాలయం నియోజకవర్గం వైయస్సార్సీపి పార్టీ ఎమ్మెల్యే వై. బాలనాగి రెడ్డి ఆదేశాల మేరకు కోసిగి మండల ఇంచార్జ్ మురళి మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో మండల పరిధి అగసనూరు గ్రామంలో ఆదివారం సాయంత్రం వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని ఆంధ్రప్రదేశ్ ప్రియతమ నేత, వైఎస్ఆర్సిపి ముద్దుబిడ్డ మాజీ సీఎం వై. జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా ఈ కార్యక్రమంలో జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి గజమాలతో అందంగా అలంకరించి జగన్ చిత్రపటం ఎదుట జగన్ ఫోటో తో కేక్ తయారు చేసి అంగరంగ వైభవంగా పెద్ద ఎత్తున కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు మాట్లాడుతూ 2029లో మళ్లీ జగన్ సీఎం అవ్వడం ఖాయం, ప్రజల కష్టాలు తీరం ఖాయమని ఈ సందర్భంగా వారు తెలిపారు. గ్రామంలో ఉండే వై. బాలనాగి రెడ్డి (భీమా) కుటుంబ అభిమానులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసి చిన్నారులు, ముసలివాళ్లు, బాలింతలకు బిస్కెట్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు.

## గ్రంథాలయం నాకు జీవితాన్ని ఇచ్చింది - నిరుపేదలకు ఇది దేవాలయం

### గ్రూప్-3లో సీనియర్ ఆడిటర్‌గా ఎంపికైన భూక్య రవి

**సుజాతనగర్ మండల జనసముద్రంన్యూస్,**
**ప్రతినిధి డిసెంబర్ 21**
భద్రాద్రి కొత్తగూడెం:జిల్లా కేంద్ర గ్రంథాలయం భద్రాద్రి కొత్తగూడెంలో చదువుకొని జీవితంలో ఉన్నత స్థాయికి ఎదిగిన భూక్య రవి, గ్రంథాలయం తనకుజీవితాన్నిఇచ్చిందనిభావోద్వేగంగా పేర్కొన్నారు.
గత కొద్ది సంవత్సరాలుగా జిల్లా కేంద్ర గ్రంథాలయంలో నిరంతరం చదువుతూ కష్టపడి గత సంవత్సరం సింగరేణి సంస్థలో ఉద్యోగం సాధించిన భూక్య రవి ప్రస్తుతం సింగరేణి హెడ్ ఆఫీస్‌లో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్నారు. తాజాగా వెలువడిన గ్రూప్-3 ఫలితాలలో సీనియర్ ఆడిటర్‌గాఎంపిక కావడం గర్వకారణమని తెలిపారు.
ఈ సందర్భంగా భూక్య రవిని గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు మరియు గ్రంథాలయ కార్యదర్శి, గ్రంథపాలకురాలు జి. మణిమృదుల శాలువాతో సత్కరించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.
గ్రంథాలయమే నా విజయానికి బాట వేసింది.
ఈ సందర్భంగా భూక్య రవి మాట్లాడుతూ, గత నాలుగు సంవత్సరాలుగా గ్రంథాలయంలో కష్టపడి చదువుతూ సింగరేణిలో ఉద్యోగం సాధించానని, అది తనకు మరింత ప్రోత్సాహంగా మారిందన్నారు. పార్ట్‌టైమ్‌లోగ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకొని గ్రూప్-3 పరీక్షకు సిద్ధమై సీనియర్ ఆడిటర్‌గా ఎంపికకావడంఎంతో సంతోషంగా ఉందని చెప్పారు. నాలాంటి నిరుపేద యువతకు గ్రంథాలయం ఒక దేవాలయంలాంటిదని, ఇక్కడ అందించిన సేవలు, సహకారం ఎప్పటికీ మరువలేనివని పేర్కొంటూ గ్రంథాలయ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.



